# TELUGU DEPARTMENT ACTIVITIES

## 2022-23 విద్యా సంవత్సరం (Academic year 2022-2023):

## యోగా దినోత్సవం: (Yoga Day Celebration)

**లక్ష్యాలు:**

**మన రోజువారీ జీవితంలో యోగా యొక్క ప్రాముఖ్యతను తెలపడం.**

**యోగా గొప్పతనాన్ని గురించి అవగాహన కల్పించడం.**

**ఒత్తిడిని ఎలా అధిగమించాలో యోగ ప్రాముఖ్యత ఎలాంటిదో తెలపడం.**




**నిర్వహణ తేదీ:**

**21-6-2022**

**కార్యక్రమం నిర్వహణ గురించి:**

**ప్రతి సంవత్సరం TTWRDC W, సిరిసిల్ల కళాశాలలో యోగా దినోత్సవాన్ని జరుపుతారు. యోగా శిక్షకులు 30రోజుల నుండి 45రోజుల వరకు మన విద్యార్థులకు**

.

శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అందరూ విద్యార్థులు ఆసక్తిగా ఉంటారు.

రోజు అధ్యాపకులు కూడా పాల్గొని, ట్రైనర్ దగ్గర కొన్ని యోగా ఆసనాలను నేర్చుకున్నారు.

**పాల్గొన్న విద్యార్థులు:**

కళాశాల విద్యార్థులు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కార్యక్రమం ప్రయోజనం:**

భారతీయ సనాతన సంస్కృతి అయిన యోగ మానవున్ని శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంచడంలో ఎంత గొప్ప ప్రాముఖ్యత వహిస్తుందో విద్యార్థులు నేర్చుకున్నారు.

**తెలంగాణా భాషా ప్రత్యేకత – విద్యార్థీ సంఘోష్టి (Students Seminar on Telangana Bhasha speciality)**

- **లక్ష్యాలు: (objectives)**
- తెలంగాణ భాష మాధుర్యం ,తెలంగాణ మాండలికం మరియు సంస్కృతి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం.
- తెలంగాణ యాస,భాష గొప్పతనాన్ని అర్థం చేసుకోవడంలో మరియు విశ్లేషించడంలో చురుకైన విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం.
- తెలంగాణ పదకోశం పై పరిశోధన మరియు ప్రదర్శన నైపుణ్యాలను మెరుగుపరచడానికి.

.

- సహకార అభ్యాస వాతావరణాన్ని పెంపొందించడానికి.



**నిర్వహణ తేదీ: (date of conducting )**

**08-09- 2022.**

**అనుసరించిన బోధనా పద్ధతులు:**

**విద్యార్థిని సెమినార్లో అనేక వినూత్న బోధన-అభ్యాస పద్ధతులను ఉపయోగించింది,**

- **విద్యార్థి బోధన:**విద్యార్థులు తాము బోధించే అంశాలను చురుగ్గా పరిశోధించి సిద్ధం చేసుకుంటారు, లోతైన అవగాహన మరియు నిలుపుదల కోసం బోధనా సామాగ్రి నీ సిద్ధం చేసుకుంటారు.

- **ప్రశ్న సమాధాన పద్ధతి:**

**విద్యార్థులు తమ సహచరులు మరియు అధ్యాపకుల నుండి ప్రశ్నలకు సమాధానమివ్వడంతో విమర్శనాత్మక ఆలోచన మరియు తక్షణ విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించారు.**

- **సహకార అభ్యాసం:**

**సహకార అభ్యాసం బృంద అభ్యసనం మరియు సామూహికఅభ్యసనం ,సమస్య-పరిష్కారాన్నీ మార్గం చూపిస్తుంది**

- **సమూహ చర్చలు:**

.

**సహకార అభ్యాసం అలవడుతుంది.**

- **అనుభవపూర్వక అభ్యాసం :**

**అనుభవపూర్వక అభ్యాసంలో అనుభవం ద్వారా నేర్చుకోవడం జరుగుతుంది.**

- **ఆన్ లైన్ వనరులు: విద్యార్థులు తమ  సెమినార్ కోసం ఆన్‌లైన్ డేటాబేస్‌లు మరియు వనరులను ఉపయోగించారు**

- **సమస్య-ఆధారిత అభ్యాసం (PBL)**

**PBL అనేది విద్యార్థి-కేంద్రీకృత బోధనాశాస్త్రం, దీనిలో విద్యార్థులు ఓపెన్-ఎండ్ సమస్యలను పరిష్కరించే అనుభవం ద్వారా ఒక విషయం గురించి నేర్చుకుంటారు.**

- **వ్యక్తిగత అధ్యయనాలు: తెలంగాణ భాష మరుగున పడడానికి గా వివిధ కరణాలను అన్వేషించారు.**

**కార్యక్రమ ఉపయోగం:**

**వివిధ రకాలైన బోధన పద్ధతులను, తోటి విద్యార్థి ద్వారా తెలుసుకొని విద్యార్థులు విభిన్న రీతులలో జ్ఞాన సముపార్జనను పొందారు.**

**విద్యార్థులు ఒకరికొకరు నిర్మాణాత్మక అభిప్రాయాన్ని అందించారు, విషయంపై లోతైన అవగాహనను కలిగిస్తుంది.**

## కాళోజీ జయంతి వేడుకలు : (celebration of kaloji Jayanthi)

- **లక్ష్యాలు: (objectives)**

తెలంగాణ భాష మాధుర్యం ,తెలంగాణ మాండలికం మరియు సంస్కృతి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం.

- **నిర్వహణ తేదీ: (date of conducting )**

.



9-09- 2022.



- **కార్యక్రమం గురించి వివరణ :(about the program)**

భారతదేశంలోని తెలంగాణాలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9వ తేదీన తెలంగాణ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రముఖ రచయిత, తెలంగాణ కవి కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా ఈ తేదీని ఎంచుకున్నారు. కాళోజీ రాజకీయ, సాంఘిక చైతన్యాల సమాహారం .కవిత్వం రాసిన ప్రజా కవి. హక్కులు అడిగినా ప్రజల మనిషి.

ఏ భాష నీది ఏమి వేషమnరా

ఈ భాష ఈ వేషమెవరికోసమురా

ఆంగ్ల మందున మాటలు అనగానే

ఇంతకుల్కేదావెందుకుర

.

తెలుగువాడిపై తెలుగు రాదంచు

సిగ్గు లేక ఇంకా చెప్పుటెన్దుకురా

అన్య భాషలు నేర్చి ఆంధ్రమ్ము రాదంచు

ఆంధ్రుడా చావవెందుకురా....... అంటూ ఇతర భాషలపై మోజుతో మాతృభాషను విస్మరించే వారిని కాళోజీ కంటే గొప్పగా ఎవరు హెచ్చరిస్తారు. ప్రపంచంలో జరుగుతున్న గందరగోళాలు అన్నింటికీ కాలోజీకలం స్పందించింది . కవితలతూటాలు చిందించింది. అడ్డమైన మురికినంత తన్నేసే జీవనది ఆయన నా గొడవ.

సెప్టెంబర్ 9, 2022న "తెలంగాణ భాషా దినోత్సవం" సందర్భంగా కళాశాలలో కాళోజీ జయంతిని ఘనంగ నిర్వహించారు. మరియు కోడి అంతయ్య (zptc) గారిని ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు

ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సాహిత్యం, సంస్కృతి ప్రాముఖ్యతను తెలియజేసేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు

ఈ రోజు తెలంగాణ భాష యాస లో కవితా రచన పోటీలు నిర్వహించారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను విశిష్టతను వివరించే పాటల పోటీలు , వ్యాస రచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతి ప్రదానం చేశారు..

- **విద్యార్థి స్పందన: (students response)**

  **తెలంగాణ వేష భాషల తొలిచూరు బిడ్డ** కాళోజి జీవిత విశేషాలను తెలంగాణ వ్యవహారిక భాష అస్తిత్వం కోసం ఆయన ఉద్యమస్ఫూర్తిని తెలుసుకొని విద్యార్థులు ఆదర్శాన్ని పొందారు. ఏళ్లుగ అనిగిమనిగి ఉన్న తెలంగాణ యాస, ఇప్పుడు అత్తరు పరిమళాలతో కొత్త సుభగులను అద్దుకోవడం చూసి ఎంతో ఆనందించారు.తెలంగాణ భాషలోని మాధుర్యాన్ని, నానుడులను,సామెతలను, పలుకుబడులను అవి ఆవిర్భవించిన తీరును తెలుసుకొని విద్యార్థులు భాష పట్ల అభిరుచిని పెంచుకున్నారు.


## సృజనాత్మక బతుకమ్మ తయారీ:(preparation of creative Bathukamma)

- **లక్ష్యము: (Objectives )**

.

- **తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే** బతుకమ్మ పండుగను నిర్వహించుట ద్వారా విద్యార్థులలో తెలంగాణ స్ఫూర్తిని పెంపొందించుట.
- ప్రకృతితో మమేకమైన తెలంగాణ జీవన విధానంనీ విషదపరచుట.







.



➢ **నిర్వహణ తేదీ: (Date of conducting)**

23-09-2022.

➢ **వివరణ : (About the program)**

హిందూ స్త్రీలు జరుపుకునే రంగురంగుల పూల పండుగ తెలంగాణ బతుకమ్మ . బతుకమ్మ సంబరాల్లో భాగంగా తొమ్మిది రోజులపాటు బతుకమ్మను ప్రత్యేక పేర్లతో పూజిస్తారు తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై అటుకుల బతుకమ్మ నాన్న బియ్యం బతుకమ్మ అట్ల బతుకమ్మ అలిగిన బతుకమ్మ వేపకాయల బతుకమ్మ సద్దుల బతుకమ్మ అంటూ తొమ్మిది రోజులు అమ్మవారిని ఆరాధిస్తారు

బతుకమ్మ అంటే తెలుగులో 'మాతృ దేవత సజీవంగా వచ్చింది' అని అర్థం మరియు మహా గౌరీ- 'జీవనదాత' దేవిని బతుకమ్మ అని కూడా పిలువబడే స్త్రీ యొక్క పోషక దేవతగా పూజిస్తారు. పార్వతీదేవి అనుగ్రహించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ బతుకమ్మను జరుపుకుంటారు .

బతుకమ్మ పండుగ తెలంగాణలోని అత్యంత ప్రత్యేకమైన పండుగలలో ఒకటి మరియు ప్రధానంగా ఈ ప్రాంత మహిళలు జరుపుకునే పండుగ. నవరాత్రులలో జరుపుకుంటారు, ఇది 'జీవన-ప్రదాత'

.

బతుకమ్మ.అందరికీ శ్రేయస్సు మరియు మంచి సంవత్సరం అంత కలగడం కోసం, ఆమె ఆశీర్వాదాలను మహిళలు కోరుకుంటారు.

TTWRDC (w),తెలుగు విభాగం వారు బతుకమ్మ పండుగ సందర్భంను పురస్కరించుకుని విద్యార్థులకు వినూత్న సృజనాత్మక కూరగాయల బతుకమ్మ తయారీపై పోటీలు నిర్వహించారు. పలువురు విద్యార్థులు పాల్గొని , పర్యావరణ హిత బతుకమ్మలను తయారు చేశారు.ఉత్తమ సృజనాత్మక బతుకమ్మలకు 1, 2, 3 బహుమతులు అందజేశారు.

- **విద్యార్థి స్పందన: (Students response)**

  - బతుకమ్మ వేడుకల నిర్వహణలో పాల్గొనిన విద్యార్థులు తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ,ఆచార వ్యవహారాలను గురించి తెలుసుకున్నారు.
  - సృజనాత్మక బతకమ్మల తయారీలో బతుకమ్మను తయారు చేసే విధానంలోని గొప్పతనం, పర్యావరణహితంగా రకరకాల పూలు, ఆకులతో వేడుకలు నిర్వహించే తెలంగాణ ప్రాంత సంస్కృతిని తెలుసుకుని అభినందించారు.
  - సృజనాత్మక బతుకమ్మల తయారీలో పాల్గొని రకరకాల బతుకమ్మలను తయారు చేసి బతుకమ్మ పాటలతో ఆడి పాడారు.

**పద్యం దాని లక్షణాలు : విద్యార్థి సంగోష్ఠి: (students seminar on poem)**

- **లక్ష్యాలు : (Objectives)**
- పద్య రచన లో యతి, ప్రాస, ఛందస్సు ద్వారా పాఠకుల్ని ఆకర్షిస్తూ పద్యం రాసేందుకు సన్నద్ధుల్ని చేయడం
- . ప్రాచీన కాలంలో సాహిత్య పరంగానే కాకుండా వైజ్ఞానిక, గణిత రంగాల్లో కూడా పద్యాన్ని ఉపయోగించారు.ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో పద్యాన్ని గురించిన అవగాహన కల్పించడం

.

- నన్నయ మొదలుకొని నేటికీ కూడా పద్యంలో వస్తున్న మార్పులు, కవి ఎలాంటి వస్తువును ఎంచుకోవాలో తెలియజేయుట.



- **నిర్వహణ తేది :**

  16-11-2022

**వివరణ:**

M. సంధ్య BCOM-III ఈ అంశాన్ని గురించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో తృతీయ సంవత్సరపు విద్యార్థినిలు పాల్గొన్నారు.

**పద్య బోధన పద్ధతులు**

**పూర్ణ పద్ధతి**

పద్య బోధనలో ఉత్తమమైన పద్ధతి పూర్ణ పద్ధతి.

పద్యాన్ని మొత్తంగా తీసుకొని బోధించడాన్ని పూర్ణ పద్ధతి అంటారు

**ఖండ పద్ధతి**

పద్యాన్ని మొత్తంగా చెప్పకుండా పద్యంలోని పదాల్ని విడదీసి ప్రతిపదానికి అర్థం చెప్పడాన్ని ఖండ పద్ధతి అంటారు.

.

ఈ పద్ధతి ద్వారా పూర్తి అర్థాన్ని విద్యార్థులకు అందించలేము. కనుక ఇది అనుసరణీయం కాదు.

**తాత్పర్యం పద్ధతి**

పద్యాన్ని మొత్తంగా చదివిన తరువాత ఉపాధ్యాయుడు అందులోని అర్థాన్ని విద్యార్థులకు బోధించే పద్ధతి.

ఈ పద్ధతి ద్వారా విద్యార్థులకు పద్యం లోని పూర్తి అర్థాన్ని తెలుసుకుంటారు.

**నిర్వహించిన వారు :**

M. సుధా సింధు

**కార్యక్రమ నిర్వహణ ప్రయోజనం: (Programm outcomes)**

- చిన్నప్పటి నుండి చదువుకున్న అంశం అయినా పద్యంలో ఉన్న సోయగం అన్నిప్రక్రియల కన్న భిన్నమైంది అని విద్యార్థులు తెలుసుకుంటారు.
- పద్యాన్ని రాగయుక్తంగా పాడితేనే అందులోని మాధుర్యాన్ని పాఠకులకు అందుతుంది అని తెలుసుకున్నారు .

## తెలుగు సెమినార్ మరియు ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి: (seminar on Jhansi Lakshmi Bai jayanti by Telugu Author Samala Kiran ).

- **లక్ష్యాలు: (objectives)**
  - **ఉన్నత విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాలలో** తెలుగు సాహిత్యం మరియు అవకాశాల గురించి అవగాహన కల్పించడం.
  - మహిళా సాధికారతలో **ఝాన్సీ లక్ష్మీబాయి** ప్రస్థానం వివరించడం.

.



- **నిర్వహణ తేదీ:( date of conducted)**

  19 నవంబర్ 2022.

- **కార్యక్రమం గురించి: (about the program)**

  - కవి మరియు రచయిత సామల కిరణ్ గారు **భవిష్యత్ ఉపాధిలో తెలుగు పాత్ర** అనే అంశంపైTTWRDC (w), సిరిసిల్ల తెలుగు విభాగం ద్వారా నిర్వహించబడిన సెమినార్ లో పాల్గొన్నారు. తెలుగు సాహిత్యంలో విద్య, ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.
  - అదే రోజు సామల కిరణ్ గారు సమక్షంలో ఝాన్సీ లక్ష్మీ బాయి జయంతి కూడా జరుపుకోవడం జరిగింది. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర మరియు మహిళా ఉపాధి అవసరాల గురించి కూడా ఆయన వివరించారు.
  - వీరాంగన మహారాణి లక్ష్మీబాయి భారతదేశ చరిత్రలో గర్వించదగిన మహిళ. నేటికీ ఆమె పేరు అన్యాయానికి దౌర్జన్యానికి వ్యతిరేకంగా పోరాడే వారి హృదయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది.

.

- సామాన్య బ్రాహ్మణ వంశంలో జన్మించిన లక్ష్మీబాయి 19వ ఏట రాణిగా మారి, వితంతువుగా మారి ఆ తర్వాత పాలనా బాధ్యతలు చేపడుతున్న సమయంలో ఆంగ్లేయులు ఝాన్సీనిబ్రిటిష్ రాజ్యంలో విలీనము చేయవలెనని చేసిన ప్రకటనకు వ్యతిరేకంగా ప్రాణ త్యాగం చేసింది.

➢ **విద్యార్థుల స్పందన:( Students response)**

- తెలుగు భాషా సాహిత్యాలలో విద్యార్థులకు ఉన్నటువంటి ఉన్నత విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలను గురించి విద్యార్థులు తెలుసుకున్నారు.
- అపూర్వమైన ఓర్పు,ధైర్యం ,సాహసాల ద్వారా ఝాన్సీ లక్ష్మీబాయి ఆంగ్లేయుల సైన్యాన్ని ఎదిరించి ,ఝాన్సీని రక్షించడానికి ఒక యోధురాలులా ఏ విధంగా వీరగతిని పొందిందో తెలుసుకున్నారు.
- ఝాన్సీ లక్ష్మీబాయి శౌర్యాన్ని, దీక్షా దక్షతలను గుర్తించారు.
- దేశభద్రతలో ,సమాజ నిర్మాణంలో మహిళా శక్తి, మహిళా సాధికారత అవసరాన్ని విద్యార్థినిలు గుర్తించారు

- తెలుగు భాష సాహిత్యంలో ఉన్నటువంటి విద్యా అవకాశాలను గురించి ఉద్యోగ ఉపాధి ఉన్నత విద్య అవకాశాలు గురించి విద్యలు తెలుసుకున్నారు.

**రాజ్యాంగ దినోత్సవము: (Constitution Day)**

**లక్ష్యము:**

- విద్యార్థులు సమానత్వం మరియు సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించేలా చేయడం.
- అన్ని ప్రాథమిక హక్కులు మరియు విధులను తెలుసుకోవడం.

.

● వివక్ష మరియు అసమానత లేని సమాజాన్ని సృష్టించడం.



**నిర్వహణ తేది:**

26-11-2022.

**కార్యక్రమం గురించి:**

TTWRDC w , తంగల్లపల్లి కళాశాలలో ఈరోజు రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రాజ్యాంగ ఆవిర్భావం, రాజ్యాంగ రచనా విధానాన్ని ,రాజ్యాంగ యొక్క ప్రాధాన్యతను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. తదనంతరంఈ రోజు కళాశాల విద్యార్థులు స్కిట్ ప్రదర్శించారు. ఈ స్కిట్ ద్వారా విద్యార్థులు ఏ దేశానికైనా రాజ్యాంగమే అత్యున్నతమైన చట్టమని, అందులో ఒక దేశానికి సంబంధించిన నియమాలు, ప్రాథమిక సూత్రాలు మరియు చట్టాలు ఉన్నాయని తెలుసుకోగలిగారు.

**పాల్గొన్న విద్యార్థులు :**

జి. సింధూజ

ఎస్.ఉహ

బి.శిరీష

బి.రోజా

డి.అఖిల

వై. ప్రవల్లిక

.

**విద్యార్థి స్పందన:**

రాజ్యాంగ రచన కోసం వివిధ దేశాల నుండి సేకరించిన పద్ధతులు ,మన రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు విధులను, ఆదేశా సూత్రాలను తెలుసుకొని విద్యార్థులు ఎంతో ఉత్సాహాన్ని పొందారు. సామాజికభద్రత కోసం విద్యా అవకాశాల కోసం చేర్చబడిన చట్టాలను విద్యార్థులు తెలుసుకున్నారు.

పోస్టర్ ప్రదర్శన :

**లక్ష్యము:**

విద్యార్థులలో భాషణా, శ్రవణ, ప్రదర్శన సామర్థ్యాలను పెంపుందించుట.

విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొండించుట.


ఏదేని ఒక అంశంపై విద్యార్థులకి ఉన్నటువంటి అవగాహనను,ఆకర్షణీయంగా తోటి విద్యార్థులకి అర్థం అయ్యేలా తెలియచేయడం.

విద్యార్థులలో బోధనమెలకువలను మెరుగుపరచుట.

**నిర్వహణ తేది: 07-12-2022.**

07 డిసెంబర్ 2022.





- కార్యక్రమం వివరణ:

.

TTWRDC (W),సిరిసిల్ల కళాశాలలో తెలుగు విభాగం వారు సబ్జెక్ట్ కి సంబంధించి వివిధ అంశాలపై పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు.

- ఈ పోటీల్లో అన్ని గ్రూపుల ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.
- తెలుగు సబ్జెక్టు కి సంబంధించిన వివిధ అంశాలపై రెండు బృందాలు పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలో పాల్గొన్నారు.
- ఈ పోటీలో B. శిరీష,A స్వాతి (Mzc 3year) విద్యార్థులు పాల్గొని , **పాట** అనే అంశంపై **పల్లెటూరి పిల్లగాడ, పసులుగాసే మొనగాడ అనే** పాటపాడి,పాఠ్యాంశాన్ని బోధించారు...
- K భవాని ( BA 2year) అనే విద్యార్థినీ **కవిత** అనే అంశంపై **శ్రీ శ్రీ** మరోప్రస్థానం లోని కవితను ఉద్వేగంతో చెప్పుతూ పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించడం జరిగింది.
- **విద్యార్థి స్పందన:**

A. నవ్య(MZC 3ఎడ్ Year )– విద్యార్థినులు ఇచ్చినటువంటి పోస్టర్ ప్రజెంటేషన్ ద్వారా ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను.

**B.** Shrisha (B Com CA 3rd year) – బోధనలో ఉన్ ఆనందం తోటి విద్యార్థులు అనుభవం ద్వారా తెలుసుకున్నాను.

మానవ హక్కుల దినం: (Human rights day)

**లక్ష్యము :(Objectives):**

- అందరికీ గౌరవం, స్వేచ్ఛ మరియు న్యాయం పై అవగాహన కలిగించడం.
- మానవ హక్కులను అర్థం చేసుకోనేలా చేయడం.
- సామాజిక న్యాయం అనే పదాల పట్ల జ్ఞానాన్ని పెంపొందించుకోనేల చెయ్యడం.
- విద్యార్థులు మానవ హక్కులకు సంబంధించిన వివిధ చట్టాల గురించి తెలుసుకునేల చేయడం.

**నిర్వహణ తేదీ: (Date of conducting)**

10 డిసెంబర్ 2022.

.




**కార్యక్రమం గురించి:**

TTWRDC (W), సిరిసిల్ల కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.

మానవ హక్కులు అనేవి ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులకు ఉద్దేశించినవి. ప్రపంచంలో పౌర, రాజకీయ హక్కులకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికలపై అవగాహన కల్పించడానికి ఏటా డిసెంబర్ 10న 'అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం' జరుపుకుంటున్నాం. ప్రతి సంవత్సరం ఓ అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని మానవహక్కుల దినోత్సవాన్ని ఐరాస నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు మనవ హక్కులపై అవగాహన కల్పించడానికి తెలుగు విభాగం తరపున వ్యాసరచన పోటీలు నిర్వహించారు .తదనంతరం కళాశాల నుండి గ్రామ ప్రజలకి అవగాహన కల్పించడానికి ర్యాలీ వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు.

**విద్యార్థి స్పందన☹Students response)**

ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్లాష్‌కార్డులు, నినాదాలతో విద్యార్థినులు ర్యాలీగా వెళ్లారు. మానవహక్కుల గురించి అవగాహన పొందిన విద్యార్థులు ఎంతో ఆనందించారు.

.

## రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలు: (State level Essay Writing compitetion)

**లక్ష్యము** : (objectives)

**G 20 సమావేశాల్లో భాగంగా గవర్నర్ ఆదేశాల మేరకు యూనివర్సిటీలలో వసుదైక కుటుంబం అనే అంశం పైన విద్యార్థినులకు వ్యాసరచన మరియు వక్తృత పోటీలను నిర్వహించి జాతి సమైక్యత పట్ల అవగాహన పెంపొందించుట.**



నిర్వహణ తేదీ:

**26 డిసెంబర్ 2022.**

కార్యక్రమం గురించి

**శాతవాహన విశ్వవిద్యాలయం "వసుదైవకుటుంబకం (ఒక భూమి ఒక దేశం మరియు ఒక కుటుంబం)" అనే అంశంపై వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీని నిర్వహించింది.TTWRDC (w), సిరిసిల్ల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు, ఒకరు ప్రసంగం మరియు ఇద్దరు విధ్యార్థులు వ్యాస రచన లో పాల్గొన్నారు. అందులో ఒక విద్యార్థి వ్యాసరచనలో ప్రథమ స్థానాన్ని సాధించి యూనివర్సిటీ స్థాయికి ఎంపిక అయ్యింది .మరియు ఆమె రాష్ట్ర స్థాయిలో పాల్గొనడానికి హైదరాబాద్ వెళ్లి ఇక్కడ కూడా ద్వితీయ స్థానం సాధించింది, అందులో ఆమె రజత పతకాన్ని గెలుచుకుంది.**

విద్యార్థినీ స్పందన :

నేను M. నిరోషా,B.A.1వ సంవత్సరం చదువుతున్నాను, నేను G20 -SUMMET'S వ్యాస రచన పోటీకి హాజరయ్యాను. మరియు నేను విశ్వవిద్యాలయ స్థాయి పోటీలలో మరియు రాష్ట్ర స్థాయి కూడా గెలిచాను.తెలంగాణ గవర్నర్ 'తమిళీసాయి సౌందరరాజన్' గారి చేతుల మీదుగా నాకు రజత పతకం వచ్చింది. నిజంగా అది నాకు మరపురాని విజయం.

**.గంగమ్మ జాతర క్షేత్ర పర్యటన: (A fieldtrip of gangama jatara)**





- **లక్ష్యాలు: objectives**

- డిగ్రీ విద్యార్థులకు "తెలంగాణ వారసత్వం మరియు సంస్కృతి"పై అవగాహన కల్పించడం.
- ప్రాంతీయ ఆచార వ్యవహారాలు సంప్రదాయాలను అర్థమయ్యేలా చేయడం

- **నిర్వహణ తేదీ: (date of conducting)**

21-01-2023.

- వివరణ:( about the program)

జాతరలు(జాతర) తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగాలు. తెలంగాణ సంస్కృతికి ప్రధానాంశం - జాతరలు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాండవ్య నది ఒడ్డున ప్రతి సంవత్సరం మాఘ శుద్ధ అమావాస్య సందర్భంగా జరిగే గంగాభవానీ జాతర ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ ఉత్సవాల్లో కుల ఐక్యతకు అద్దం పట్టేలా నాయీబ్రాహ్మణులు నిర్వహించే రామప్ప జాతర, గంగపుత్రులు గంగమ్మ జాతర, రజకులు నిర్వహించే మాదాలేశ్వర జాతర నిర్వహిస్తున్నారు.

.

మాఘమాసం ప్రారంభానికి రెండు రోజుల ముందు నుంచే ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ ఉత్సవాల్లో శివపార్వతుల కల్యాణం, పల్లకీ సేవ, ఒడి బియ్యం, పట్నం వేయడం, ఒగ్గథ, పురాణ శ్రవణం వంటి అనేక రకాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. సుమారు 50 నుంచి 60 ఏళ్లుగా జరుగుతున్న ఈ పూజల్లో పాల్గొనడం ద్వారా వివిధ రకాల దోషాలు నివృత్తి చేసుకోవచ్చని ప్రజల నమ్మకం.సిరిసిల్ల పరిసర ప్రాంతాలైన సిద్దిపేట, గోదావరిఖని, హుస్నాబాద్, సుమారు లక్షన్నర మంది ప్రజలు మంథని, కరీంనగర్, మంచిర్యాల్ తదితర ప్రాంతాలు ఈ జాతరలో పాల్గొంటాయి.

- **విద్యార్థి ప్రతిస్పందన: ( student response)**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, జాతర విశిష్టత, ప్రాంత సాంస్కృతిక సంపదను విద్యార్థులు తిలకించి పరవశించిపోయారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు: (celebration of international



mother language day)

- **లక్ష్యాలు: (objectives)**

  , యొక్క ప్రాముఖ్యత మరియు మాతృభాష మాట్లాడటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించడం.

- **నిర్వహణ తేదీ: (date of conducting)**

21-02- 2023.

.



- కార్యక్రమం గురించి: (about the program)
  - భాష యొక్క ప్రాధాన్యత గురించి తెలుసుకోవడం కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం జరుపుకుంటారు.
  - మాతృభాష లేనిదే మానవజాతి కి వికాసం లేదు .అన్యభాషలు ఎన్ని నేర్చినప్పటికీ మాతృభాషలో ప్రవీణుడు కానీ వాడు ,విజ్ఞానం సమపార్జన చేయలేడు .
  - నీతి, నిజాయితీ ,మంచి నడవడిక నేర్పేది మాతృభాష.
  - ఆంగ్ల భాష అనే రోడ్డు రోలర్ కిందపడి ఇప్పటికే బక్క చిక్కిన మాతృభాషలెన్నో నలిగి కనుమరుగైపోయాయని యునెస్కో సర్వే తెలిపింది.
  - అమ్మ భాషను రక్షించుకోవడానికి 1999లో 30వ యునెస్కో మహాసభ ఫిబ్రవరి 21 న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం గా ప్రకటించింది.
  - భాష కేవలం భావాలు వ్యక్తం చేయడానికి ఉపయోగపడే సాధనమే కాదు ఒక జాతి ఉనికిని సంస్కృతిని మొత్తంగా జీవన విధానాన్ని పరిచయం చేస్తుంది.
  - నిజమైన భావ ప్రేరేపణ ,ప్రగతి మాతృభాష వల్లనే వస్తుందని స్వభాషలో విద్య ఉంటే స్వరాజ్యం ఎప్పుడో వచ్చేదని గాంధీజీ చెప్పారు.
  - మాతృభాషలో విద్యను బోధిస్తే  మానసిక వికాసానికి సంపూర్ణ మూర్తిమత్వానికి దోహదం చేస్తుంది.

.

- అందుకే మాతృభాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి పరమావధి కావాలి అమ్మ భాష అన్నా,తెలుగు మాటలు పాటలు కూడా మనకు ఇష్టమే, కానీ తెలుగు అంటే నవతరానికి చులకన.
- మాతృభాషకు అధికార హోదా ఇచ్చి భాషను బతికించుకోవలసిన అవసరం ఉంది. సాహిత్య వారసత్వ సంపదకు జాతి మనుగడకు మాతృభాష ఎంతో దోహదం చేస్తుంది.
- అటువంటి మాతృభాషను అపురూపంగా చూసుకోవలసిన ఆవశ్యకత ఉంది .
- ఈ కర్తవ్యాన్ని గుర్తు చేసేందుకే ప్రతి సంవత్సరం **అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని** నిర్వహిస్తున్నారు. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా భాష మరియు సంస్కృతుల ప్రాధాన్యత పై అవగాహనను పెంపొందించడాని కళాశాల స్థాయిలో విద్యార్థుల కోసం TTWRDC W సిరిసిల్ల, తెలుగు విభాగం వారు వ్యాసరచన పోటీని, మాతృభాష ప్రాధాన్యత తెలిపే పాటల పోటీలు నిర్వహించారు.

➢ **విద్యార్థి స్పందన: (Students response)**

- మాతృభాష ఆవశ్యకతను తెలుసుకున్న విద్యార్థులు తెలుగు భాషలో మాట్లాడడానికి వ్రాయడానికి ఉన్నత చదువులు చదవడం ద్వారా మాతృభాషను సంరక్షించుకోవాలి అని స్ఫూర్తిని పొందారు.
- మాతృభాషల నిర్వీర్యమైతే సాంస్కృతిక వైవిధ్యం దిబ్బతి ఉంటుంది అని విద్యార్థులు గుర్తించారు.
- దేశభాషలందు తెలుగు లెస్స అని అన్నారు శ్రీకృష్ణదేవరాయలు. తెలుగు భాషలోని మాధుర్యం గొప్పతనం మరే భాషలోనూ లేవని నిజాన్నిగ్రహించారు.

- **3. భాషాత్మక సమాలోచన.**

- **లక్ష్యము:**

.

- డిగ్రీ స్థాయి వరకు తెలుగు భాషను బోధన అంశంగా అభ్యసించిన విద్యార్థులకు ఉన్నత విద్య మరియు




ఉద్యోగ ఉపాధి రంగాలలో కల అవకాశాలను విశదపరచుట

- నిర్వహణ తేది:
- 12-04-2023.
- వివరణ:
- "పేదవారికి అక్షరమే పెన్నిధి, విద్యార్థులను ఆ సన్నిధికి చేర్చుట నిరంతర బోధనా విధి." అనే సంకల్పంతో వ్యక్తిత్వ వికాస సేవ కోసమే అధ్యాపక వృత్తిలో కొనసాగుతూ, భాషా సంస్కృతి పై అభిరుచితో హై స్కూల్ స్థాయి నుంచి రచనలు చేస్తూ, జాతీయ అంతర్జాతీయ సదస్సులలో పత్ర సమర్పణలు చేశారు డాక్టర్ మట్ట సంపత్ కుమార్ రెడ్డి గారు.తెలంగాణ భాష అస్తిత్వంపై మక్కువతో" తెలంగాణ కథ స్థానికత" అనే అంశంపై తన పరిశోధనా వ్యాసంగాన్ని పూర్తి చేశారు.

- డాక్టర్ సంపత్ కుమార్ రెడ్డి గారు మాతృభాష యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ శిశువు పెరుగుదలకు అమ్మపాలు ఎంత అవసరమో వ్యక్తిత్వ వికాసానికి మాతృభాష అంతా అవసరం అని పేర్కొన్నారు. నిజమైన భావప్ ప్రేరణ ప్రగతి మాతృభాష వాళ్ళని లభిస్తాయని పేర్కొన్నారు.

- డా.మట్ట సంపత్ కుమార్ రెడ్డి గారు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో అవకాశాలను గురించి వివరిస్తూ, మాతృభాషపై పట్టు సాధించడం ద్వారా పత్రిక మరియు మీడియా రంగంలో పెరుగుతున్న ఆదరణ వివిధ ఉద్యోగాలకు అర్హత గురించి వివరించారు. తెలంగాణ భాష పై పట్టు పెంచుకోవడం వలన సాహిత్య రంగంలో ఏ విధంగా అవకాశాలను సొంతం చేసుకోవచ్చు వివరించారు. తెలంగాణ పదకోశం ,నుడికారాలు ,జాతీయాలు ,సామెతలు నేర్చుకోవడం ద్వారా పత్రిక మరియు మీడియా రంగాలలోనూ సాహిత్య రచనలలోనూ విభిన్న అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవచ్చు తెలిపారు.

- విద్యార్థి ప్రతిస్పందన:

.

- మాతృభాషలో విద్యార్జన వలన కలిగే ఉపయోగాలను, అవకాశాలను వివరిస్తూ డాక్టర్ మట్ట సంపత్ కుమార్ రెడ్డి గారు చేసిన ప్రసంగం విద్యార్థులను ఉత్తేజితలను చేసింది. విద్యార్థులు మాతృభాష విశిష్టతను, ఔన్నత్యాన్ని గుర్తించి విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలను తెలుసుకొని ఉన్నత విద్యలో తెలుగు సబ్జెక్టును ఎంచుకోవడంలో ఆసక్తిని ప్రదర్శించారు.





.



**పద్యం - విద్యార్థి సంగోష్ఠి: (student seminar on poem)**

- కార్యచరణ: (Objectives)
- విద్యార్థులలో పఠన ,లేఖన, భాషణ, శ్రవణ, గ్రహణ సామర్థ్యాలను పెంపొందించడం.
- విద్యార్థులలో పద్యం గురించి అవగాహన తీసుకురావడం.
- సంస్కృత భాషలో, తెలుగు భాషలో పద్యాలను పరిచయం చేసి పద్యకవులను, వారి రచన శైలిని గూర్చి తెలుపడం .
- పద్యం రచనా విధానాన్ని ప్రత్యేకతను విద్యార్థులకు విషదపరచడం.
- పద్య ఆలాపనలో మాధుర్యాన్ని అనుభూతిలోకి తీసుకురావడం.
- తేదీ: (Date of conducting)

.

10-05-2023.



- వివరణ: (Explanation):

  D.శిరీష,M. అక్షిత (B Com 3Rd year) విద్యార్థులు ఈరోజు "పద్యం" అని అంశంపై చర్చ సంగోష్ఠి లో పాల్గొనడం జరిగింది.

- ఈ పాఠ్యాంశం ద్వారా పద్యం అంటే ఏమిటి? మరియు పద్య లక్షణాలను గురించి పూర్తిగా వివరించారు.

- **అనుసరించిన బోధనా విధానం:**
- **పఠన పద్ధతి:**
- Poetry must be read,but not taught అని అభిప్రాయానికి ప్రతిబింబం అని చెప్పదగిన పద్ధతి పఠన పద్ధతి కేవలం పద్యాన్ని పఠించడం ద్వారా విద్యార్థులకు పద్యభావాన్ని అవగతం చేయించవచ్చు. విద్యార్థి స్వయంగా పద్యాన్ని చదువుతూ నేర్చుకుంటారు.

.

- **ఖండ పద్ధతి :**
- పద్యాన్ని బోధించేటప్పుడు ఆ పద్యాన్ని చదివి విద్యార్థులకు వినిపించి ఆపద్యంలోని అర్థాన్ని ముందు చెప్పి చివరలో భావం చెబుతూ బోధిస్తే అది ఖండ పద్ధతి.

**ప్రతిపదార్థ తాత్పర్య పద్ధతి**:

విద్యార్థి ప్రతిపదార్థం తాత్పర్యం రెండు బోధిస్తూ చెప్పే పద్ధతి.

- కార్యక్రమ నిర్వహణ ఉపయోగాలు:
  - విద్యార్థులు పద్యం తెలుగు సాహిత్యంలో ప్రధానమైన అంశమని తెలుసుకున్నారు .
  - పద్యం తెలుగు సాహిత్యంలో ఇమిడిపోయి సాహిత్య పరిమళాన్ని పెంచడంలో ఏ విధంగా తోడ్పడిందో తెలుసుకున్నారు.
  - వివిధ రకాల పద్యాలు మరియు వాటి ప్రత్యేకతలను తెలుసుకున్నారు.
    - వేమన ఏనుగు లక్ష్మణ కవి, పోతులూరి శేషప్ప ,తిక్కన, నన్నయ మొదలగు కవులంతా సమాజ హితం కోసం వ్యక్తిత్వ వికాసం కోసం ఎంత చక్కని పద్యాలను అందించారు తెలుసుకున్నారు

## పద్యం - విద్యార్థి సంగోష్ఠి: (student seminar on poem)

- కార్యచరణ: (Objectives)
- విద్యార్థులలో పఠన ,లేఖన, భాషణ, శ్రవణ, గ్రహణ సామర్థ్యాలను పెంపొందించడం.
- విద్యార్థులలో పద్యం గురించి అవగాహన తీసుకురావడం.
- సంస్కృత భాషలో, తెలుగు భాషలో పద్యాలను పరిచయం చేసి పద్యకవులను, వారి రచన శైలిని గూర్చి తెలుపడం .
- పద్యం రచనా విధానాన్ని ప్రత్యేకతను విద్యార్థులకు విషదపరచడం.
- పద్య ఆలాపనలో మాధుర్యాన్ని అనుభూతిలోకి తీసుకురావడం.
- తేదీ: (Date of conducting)

.

10-05-2023.



➢ వివరణ: (Explanation):

D.శిరీష,M. అక్షిత (B Com 3Rd year) విద్యార్థులు ఈరోజు "పద్యం" అని అంశంపై చర్చ సంగోష్ఠి లో పాల్గొనడం జరిగింది.

- ఈ పాఠ్యాంశం ద్వారా పద్యం అంటే ఏమిటి? మరియు పద్య లక్షణాలను గురించి పూర్తిగా నేర్చుకున్నారు.
- పద్యం తెలుగు సాహిత్యంలో ప్రధానమైన అంశమని తెలుసుకున్నారు .
- పద్యం తెలుగు సాహిత్యంలో ఇమిడిపోయి సాహిత్య పరిమళాన్ని పెంచడంలో ఏ విధంగా తోడ్పడిందో తెలుసుకున్నారు.
- వివిధ రకాల పద్యాలు మరియు వాటి ప్రత్యేకతలను తెలుసుకున్నారు.
- వేమన ఏనుగు లక్ష్మణ కవి, పోతులూరి శేషప్ప ,తిక్కన, నన్నయ మొదలగు కవులంతా సమాజ హితం కోసం వ్యక్తిత్వ వికాసం కోసం ఎంత చక్కని పద్యాలను అందించారు తెలుసుకున్నారు.

.

➢ నిర్వహించిన వారు:

E.భార్గవి(guest lecturer)

➢ విద్యార్థి స్పందన:

➢ ఐశ్వర్య రేణుక (B Com 3Rd year)- ఈ పాఠ్యాంశం ద్వారా చిన్నప్పటి నుండి నేర్చుకున్న పద్యాలలో దాగి ఉన్న గొప్పతనం, నీతుల గురించి తెలుసుకున్నాము.

➢ A.అనూష(B Com 3Rd year) -సామాజిక మార్పులు మానవహితంలో పద్యాలు ఎలాంటి మార్పులను తీసుకువచ్చాయో నేర్చుకున్నాను .

➢ శిరీష( B Com 3Rd year) – తెలుగు సాహితీ పరిణామములు పద్యాలు ఎటువంటి మార్పులను లక్షణాలను సంతరించుకున్నాయో తెలుసుకోగలిగాను.

➢ శైలజ(B Com 3Rd year)-పద్య రచన లక్షణాలను తెలుసుకోవడం ద్వారా పద్య రచన పైన నాకు ఆసక్తి కలిగింది.

**2021-22 విద్యా సంవత్సరం: ( Academic Year 2021-2022)**

**మహిళా సమానత్వ దినోత్సవం:(women equality day)**

**లక్ష్యాలు: పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం గురించి అవగాహన కల్పించడం.**

**దేశం యొక్క ఐక్యత మరియు సమగ్రతను కాపాడేలా విద్యార్థులను సన్నద్ధులను చేయడం.**

**మహిళ హక్కుల గురించి తెలుసుకోవడం.**

.





**తేదీ: 26/08/2021**

**కార్యక్రమ నిర్వహణ:**

**కళాశాల మైదానంలో కార్యక్రమం ప్రారంభోత్సవంతో ప్రారంభమైంది, ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు మరియు అతిథి వక్తలు సమావేశమయ్యారు. ఈ వేడుకలో లింగ సమానత్వం కోసం మరియు నేటి సమాజంలో మహిళల హక్కుల ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ప్రసంగాలు ఇవ్వబడ్డాయి.**

**ప్రజా నాయకత్వం, నాయకత్వంలో మహిళా ప్రాతినిధ్యం, జెండర్ స్టీరియోటైప్స్, వివిధ రంగాల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు వంటి అంశాలపై చర్చలు జరిగాయి. ఈ చర్చలు విద్యార్థులు అర్థవంతమైన సంభాషణలో పాల్గొనడానికి మరియు కళాశాలలో మరియు బాహ్య సమాజంలో లింగ సమానత్వాన్ని ఎలా ప్రోత్సహించాలనే దానిపై ఆలోచనలను పంచుకోవడానికి ఒక వేదికను అందించాయి.**

**మహిళల హక్కులు మరియు సాధికారతకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఇంటరాక్టివ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి. మహిళలకు ఆర్థిక అక్షరాస్యత, స్వీయ-రక్షణ పద్ధతులు మరియు కార్యాలయంలో లింగ నిబంధనలను ఉల్లంఘించే అంశాలు ఉన్నాయి. ఈ సెషన్‌లు విద్యార్థుల వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో లింగ సంబంధిత సవాళ్లను నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.**

**ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొనిTTWRDC W, తెలుగు విభాగం వారు ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొనే సవాళ్లు - మహిళ సాధికారత అనే అంశంపై వ్యాసరచన వక్తృత్వ పోటీలో నిర్వహించబడ్డాయి.**

**కార్యక్రమ నిర్వహణ ఫలితం : (program *outcome*s)**

**విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సహకారంతో మా కళాశాలలో మహిళా సమానత్వ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇన్ఫర్మేటివ్ సెషన్‌లు, ఆకర్షణీయమైన కార్యకలాపాలు మరియు కళాత్మక వ్యక్తీకరణల కలయిక ద్వారా, లింగ సమానత్వ సమస్యలపై అవగాహన పెంచడంలో మరియు కళాశాల సంఘంలో సానుకూల మార్పును ప్రేరేపించడంలో ఈవెంట్ విజయవంతమైంది. మేము సాధించిన విజయాన్ని ప్రతిబింబిస్తున్నప్పుడు**

.



తెలుగు భాష దినోత్సవము -గిడుగురామ్మూర్తి పంతులు - విద్యార్థి సంగోష్టి: (student seminar on తెలుగు language day)

- **కార్యాచరణ:(activity conducted)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- తెలుగు భాష కోసం కృషి చేసిన కవులను, వారి కృషిని మరో మారు గుర్తు చేయుట.
- గ్రాంథిక భాష, వ్యావహారిక భాషల మధ్య తారతమ్యం తెలుపుతూ, వ్యావహారిక భాషని ఆధునిక కాలంలో పరిచయం చేసిన "గిడుగురామ్మూర్తి పంతులు" గారి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలుపుట.

- **నిర్వహణ తేది: (Date of conducting).**

**27/08/2021**

.

- **వివరణ: (explaination)**

- B. అఖిల, A. అఖిల (BA I YEAR) విద్యార్థినులు ఈ చర్చ గోష్టిలో మాట్లాడారు. BA మొదటి సంవత్సరం విద్యార్థినిలు ఈ చర్చలో పాల్గొన్నారు.
- పండితులకు అర్థం అయ్యే గ్రాంథిక భాషను పామరులకు సైతం అర్థమయ్యే వ్యావహారిక భాషగా సాహిత్య పరంగా పరిచయం చేసిన వ్యక్తి "గిడుగు రామ్మూర్తి" అని తెలుసుకుంటారు.
- ఈ వ్యావహారిక భాషోద్యమ కవి రాసిన రచనలను తెలుసుకుంటారు. అతని జన్మదినాన్ని పురస్కరించుకొని (August 29) ఆ రోజుని తెలుగు భాష దినోత్సవంగా జరుపుకోవడం అవుతుందని మరోసారి గుర్తు చేసుకుంటారు.

- **నిర్వహించిన వారు(organised by )**

**M.సుధా సింధు (HOD)**

- **విద్యార్థి స్పందన: (students Response)**

- G. స్రవంతి BA- ప్రాచీన కాలంలోని భాషకి, ఆధునిక కాలంలోని భాషకి చాలా తేడా ఉంది. వచన సాహిత్యము అర్థమైనట్టు ప్రాచీన సాహిత్యము అర్థం కాదు.
- భవాని BA- తెలుగులో వ్యావహారిక భాషాను గురించి కృషి చేసి, దాన్ని వాడుకలోకి తెచ్చిన కవులను పరిచయము చేయడం నచ్చింది.

**కాళోజీ జయంతి వేడుకలు** (celebration of Kaloji Jayanthi):

- **లక్ష్యం: ( Objectives)**

- తెలంగాణ భాష మరియు దాని అస్తిత్వం గురించి అవగాహన కల్పించడం.
- తెలంగాణ మాండలికంలోని భాషా పదాలను, నుడికారాలు , సామెతలు విద్యార్థులకు అవగాహన పరచుట.

.

- తెలంగాణ భాష అస్తిత్వం కోసం కాళోజీ నారాయణ రావు గారు చేసిన కృషిని విద్యార్థులకు విషదపరుచుట.

➢ **నిర్వహణ తేది: (Date of conducting)**




9-09-2021.

➢ **కార్యక్రమం గురించి: ( About the Program)**

తెలంగాణ భాషా దినోత్సవం:

భారతదేశంలోని తెలంగాణలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటారు. ప్రముఖ రచయిత, తెలంగాణ కవి కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా ఈ తేదీని ఎంచుకున్నారు.  తెలంగాణ ప్రభుత్వం తెలుగు తెలంగాణ యాసను మెరుగుపరిచేందుకు నిధులు మరియు అవార్డులను అందిస్తుంది.

.

నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన కాళోజి తెలుగు పట్ల ,తెలంగాణ భాష పట్ల అంతులేని ప్రేమ కనబరిచారు. పండితుల భాషలో కాకుండా, సామాన్యుడి భాషలో రచనలు చేశారు. జనం గోడుకు ఆయన కలం గొంతుకైంది. తెలుగు భాష ఒకటైన, మాండాలికాలు ఎన్నో . తెలంగాణ యాసను చులకన చేసే వారిని తీవ్రంగా విమర్శించాడు కాళోజి.

తెలంగాణ 'యాస' నెప్పుడు

ఈసడించు భాషీయుల

సుహృద్భావన ఎంతని

వర్ణించుట సిగ్గుచేటు

అని తెలంగాణ యాసను విమర్శించే వారికి దీటుగా బదులిచ్చారు.

కాళోజీ భారతీయ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ఫాసిస్ట్ వ్యతిరేక మరియు తెలంగాణ రాజకీయ కార్యకర్త. అతను తెలుగు, ఉర్దూ, హిందీ మరియు మరాఠీ భాషలలో గొప్ప రచయిత మరియు కవి. నిజాంల భూస్వామ్య వైఖరిని తీవ్రంగా వ్యతిరేకించిన గౌరవనీయ రాజకీయ కార్యకర్త కూడా. నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై ముక్కుసూటిగా స్పందించి పాలకులపై అక్షరాధాలను సంధించారు తెలంగాణ ప్రజల ఆర్తి ఆవేదన ఆగ్రహాన్ని ఆయన గేయాలు కళ్ళకు కడతాయి.1992లో ఆయనకు పద్మవిభూషణ్ పురస్కారం లభించింది.

ఈ సందర్భంగా తెలుగు విభాగం, 9 సెప్టెంబర్ 2021న కాళోజీ చేసిన కృషికి జ్ఞాపకార్థంగా , ఆయన సంస్మరణ దినోత్సవం నిర్వహించడం జరిగింది. తెలంగాణ యాసను భాషను ప్రతిబింబించేలా విద్యార్థుల ప్రసంగాలు వ్యాసరచన పోటీలు ,కవితా పోటీలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

- **విద్యార్థి స్పందన: (Students Response )**

డిగ్రీ ప్రథమ ,ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, సామాన్యుడి భాష యాస ద్వారా సమస్యలపై గళం విప్పిన కాలోజీ నారాయణ రావు నుండి స్ఫూర్తిని పొందారు. తెలంగాణలోని పలుకుబడులు, సామెతలు ,నానుడులు, శాస్త్రాలు ,పదజాలం మొదలగు వాటి యొక్క విలువని గుర్తించారు. తెలంగాణ భాషలో రచనలు కొనసాగించడానికి ఆసక్తిని కనబరిచారు.

**బతుకమ్మ వేడుకల నిర్వహణ : (celebration of bathukamma festival)**

.

- **లక్ష్యము: (Objectives )**
  - తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కళాశాలలో నిర్వహించుట ద్వారా విద్యార్థినిలకు ఆచార వ్యవహారాల విలువలను తెలియపరచుట.
  - విభిన్న రకాలైన సృజనాత్మక బతకమ్మలను తయారు చేసేలా పోటీలను నిర్వహించడం ద్వారా బతుకమ్మ ఆకృతిలో అంతరార్థం ,తయారీ విధానం ,ఆలోచన పరిధి విస్తృతిని పెంచడం వంటి అంశాలలో విద్యార్థులను ప్రోత్సహించడం.





- **నిర్వహణ తేదీ: (Date of conducting)**

  05-10-2021

- **వివరణ: (About the program )**
  - తెలంగాణ ఆత్మగా భావించే పండుగల్లో బతుకమ్మది విశిష్ట స్థానం.
  - ఈ ఉత్సవాలు అశ్వియూజ శుద్ధ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి.
  - రంగురంగుల పూలతో త్రికోణకారంలో బతుకమ్మను పేర్చి అలంకరించి స్త్రీలు, యువతులు అందమైన వస్త్రాలు ధరించి బతుకమ్మ చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయాకారంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతారు.

.

- ఈ పాటల్లో ప్రజలు తమ కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం, చరిత్ర, పురాణాలు మేలవిస్తారు.
- తెలంగాణ అస్తిత్వంగా పేర్కొనే బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపుకుంటున్నారు.
- బతుకమ్మ పుట్టుక ,చరిత్రను వర్ణించడానికి అనేక పౌరాణిక గాథలు వ్యాప్తి లో ఉన్నాయి.
- బతుకమ్మను పెర్చడంలో గునుగు పూలు ,తంగేడు పూలు ముఖ్యభూమికను పోషిస్తాయి.
- తొమ్మిది రోజులు తొమ్మిది పేర్లతో పిలువబడే బతుకమ్మలకు విభిన్న రకాలైన పిండివంటలను నైవేద్యంగా సమర్పిస్తారు.
- బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని TTWRDC (W), సిరిసిల్ల కళాశాల తెలుగు విభాగం వారు విభిన్న రకాలైన సృజనాత్మక బతకమ్మలను పేర్చే పోటీలను విద్యార్థులకు నిర్వహించారు.
- విద్యార్థులు ఆకులు , పువ్వులు, మట్టి, వస్త్రములు, కాగితము వంటి పర్యావరణహితకరమైన పదార్థాలతో రకరకాల బతుకమ్మలను పేర్చి, వాటిని గౌరమ్మ లుగా భావిస్తూ బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో అలరించారు.
- బతుకమ్మ తయారీ పోటీలలో తమ సృజనాత్మకతతో అందమైన బతుకమ్మలను తయారుచేసిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

➢ **విద్యార్థి స్పందన: (Students response)**

- తెలంగాణ సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పుట్టుపూర్వోత్తరాలు, తయారు చేసే విధానం, పాటల ప్రాముఖ్యతను తెలుసుకున్న విద్యార్థులు తెలంగాణ జీవన సంస్కృతిని అభినందించారు.
- సృజనాత్మక బతకమ్మల తయారీలో పాల్గొనడం ద్వారా వారిలో ఉన్న అంతర్గత జ్ఞానాన్ని కళాత్మకంగా ప్రదర్శించారు.
- తెలంగాణ ప్రాంతీయ సంస్కృతిని అద్దం పట్టేలాగా ఉన్న బతుకమ్మ పాటల ద్వారా తెలంగాణ మహిళల జీవితాలలోని శ్రమైకసౌందర్యాన్ని, సుఖదుఃఖాలను, బంధాలను అర్థం చేసుకోగలిగారు.

**స్నాతకోన్నత విద్య శిక్షణా తరగతులు ( PG coaching Classes)**

.

## లక్ష్యాలు

- డిగ్రీ చదివిన  తరువాత విద్యార్థుల ఆసక్తిని బట్టి ఉన్నత చదువులు చదవడం కోసం ప్రవేశ పెట్టబడ్డది స్నాతకొన్నత విద్య.
- పేరొందిన విశ్వవిద్యాలయాలలో ప్రవేశ పరీక్ష కోసం విద్యార్థుల్ని సన్నద్ధుల్ని చేయడానికి మన కళాశాలలో స్నాతకొన్నత విద్య తరగతులు నిర్వహించడం జరిగింది.



## తరగతుల నిర్వహణ

- 2021 నుండి ప్రస్తుతం వరకు
- 1 గంట వ్యవధి కాలం (3-4 సాయంత్రం)
- **నిర్వహించిన వారు**
- S.జయశ్రీ
- M.సుధా సింధు
- E.భార్గవి

.

- N. శాలిని

**ప్రధాన ఉద్దేశ్యం**

- సాహిత్యం పట్ల అభిరుచి ఉన్న విద్యార్థినిలు తెలుగు శాఖ వారు నిర్వహించే పీజీ తరగతులకు హాజరైనారు.
- పరిశోధన రంగాలలో రాణించడానికి , ఉన్నత విద్యావకాశాలు కల్పించడానికి , ఉద్యోగాలకు సన్నద్ధుల్ని చేయడానికి ఈ శిక్షణా తరగతులు ఎంతో సహాయపడతాయి.
- ఈ తరగతులలో ప్రతి వారం విద్యార్థులు నేర్చుకున్న అంశాలను గురించి పరీక్షలు నిర్వహించబడతాయి.
- **కార్యాచరణ ఫలితాలు**
- 2022 విద్యా సంవత్సరంలో P. సౌజన్య అనే విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీలో సీట్ సాధించింది.
- 2023 విద్యా సంవత్సరంలో స్వర్ణ అనే విద్యార్థి ఉస్మానియా యూనివర్సిటీలో సీట్ సాధించింది.

## తెలంగాణ భాష - యాస - విద్యార్థి సంగోష్టి: (students seminar on Telangana Bhasha – yasa )

- **కార్యాచరణ**: (Activity conducted)

- విద్యార్థులకు భాషలోని మండలికాలను, భాష వైవిద్యతను తెలుపుట.
- తెలంగాన ప్రాంత సంస్కృతిని సాంప్రదాయాలను పరిచయం చేయుట. అంతరించిపోతున్న పదజాలాన్ని మళ్ళీ గుర్తు చేయుట.

  - **నిర్వహణ తేది: (Date of conducting)**

    **13/12/2021**

- **వివరణ: (About the Program)**

.

- N. అంజుమాలిక, D. నందిని (MPCS-I YEAR) విద్యార్ధినులు ఈ చర్చ గోష్టిలో మాట్లాడారు. MPCS మొదటి సంవత్సరం విద్యార్థినిలు ఈ చర్చలో పాల్గొన్నారు.
- ప్రాచీన కాలం నుండి వాడుకలో ఉన్నప్పటికీ కూడా, ఈ భాషకి ఆధునిక కాలంలో సాహిత్య పరంగా, చలన చిత్ర పరంగా, రాజకీయంగా ఎంతో ఆదరణ లభించింది అన్న విషయం చెప్పడం జరిగింది.
- తెలుగు ప్రాంతంలోనే తెలంగాణకి ప్రత్యేక స్థానం ఉందంటూ, ఈ భాష వాడకంలోను, సంస్కృతిలోనూ కొత్తదనం ఎప్పటికప్పుడు కన్పిస్తుందన్న విషయం విద్యార్థులు అవగతం చేసుకొంటారు.
- తెలంగాణ భాష యాస లో సాహిత్యము రచన చేసిన కవులను వారి రచనలను తెలుస్కుంటారు.
- తెలంగాణ యాసలోని సామెతలను పలుకుబడులను వాటి ఉత్పత్తిని ప్రయోగ సందర్భాలను తెలుసుకొని ఆనందిస్తారు.

➢ **నిర్వహించిన వారు:**

**M.సుధా సింధు (HOD)**

➢ **విద్యార్థి స్పందన: (students response )**

- వినీక (MPCS)- తెలంగాణ రాకముందు ప్రాంతీయ పరంగా ఒక భాష ఉందని, మనం వాడినప్పటికి మనకే తెలియని ఒక వ్యంగానికి లోను అవుతున్నమని ఈ అంశం ద్వారా తెలిసింది.
- మంజుల (MPCS)- తెలంగాణ యాస బాగుంది, కాని మన భాషలో కొన్ని పదాలు ప్రత్యేకత గుర్తించక పోవడం బాధాకరం.
- సంధ్య (MPCS)-I తెలంగాణ భాష మాట్లాడటం సులభంగా ఉంది. కాని సాహిత్య పరంగా చదవడం కష్టం. ఐనప్పటికీ మాండలిక పదసంపద తెలంగాణ మొత్తం విస్తరించాలి.

.


సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు: (conducting Rangoli competition on the occasion of Pongal festival in college)

- **కార్యాచరణ: (Activity conducting)**

తెలుగువారి పండుగల ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించడం.

- నిర్వహణ తేదీ(Date of conducting)

11-01- 2022.




- కార్యక్రమం నిర్వహణ : (About the program)

దేశంలోని వివిధ ప్రాంతాలలో జరుపుకునే ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి. జనవరి 14న జరుపుకునే రోజు శుభప్రదమైన ఉత్తరాయణం ప్రారంభాన్ని సూచిస్తుంది. మకర సంక్రాంతి భిన్నత్వంలో సంఘీభావానికి ఆదర్శవంతమైన ఉదాహరణ. భారతదేశంలోని ప్రతి రాష్ట్రం మకర సంక్రాంతిని జరుపుకోవడానికి వివిధ మార్గాలను కలిగి ఉంది, అయితే ఇతివృత్తం- పంట కాలం . వ్యవసాయం ప్రధానమైన మనదేశంలో పంటలు చేతికొచ్చే కాలం ఇది. సంపదను కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుక సంక్రాంతి. ఆధ్యాత్మికతతో పాటు, మానవ సత్సంబంధాల సౌహర్దము ,పండుగల సంప్రదాయాల్లో కలిసి ఉంటుంది.

.

సంక్రాతి పండుగ ప్రాముఖ్యతను, ప్రత్యేకత ను ప్రతిబింబించేలా విద్యార్థులకు TTWRDC( W) తెలుగు శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు Rangoli competition నిర్వహించారు.

- **విద్యార్థి స్పందన (students response)**
  - తెలుగు ప్రాంతాలలో సంక్రాంతి పండుగను నిర్వహించడం వెనక గల సాంస్కృతిక, శాస్త్రీయ కారణాలను విద్యార్థులు తెలుసుకున్నారు.
  - సంక్రాంతి పండుగ సందర్భంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలు జీవన విలువలను పెంపొందింప చేయడానికి, ఆరోగ్యాన్ని పెంపొందించడానికి, కుటుంబంతో సరదాగా గడపడానికి ఏ విధంగా ఉపయోగపడతాయో తెలుసుకున్నారు.
  - వ్యవసాయం ప్రధాన ఆధారమైన మనకు సంక్రాంతి పండుగ సందర్భంగా మన జీవన సంస్కృతిలో మమేకమైన మూగజీవాలను ఆరాధించడం ఇక్కడి సంస్కృతికి ప్రతిక అని గుర్తించారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం:(National VOTERS DAY)

**లక్ష్యము: (Objectives)**

- ఎన్నికల యొక్క ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకొని ఎన్నికలలో పాల్గొనేలా చేయడం.
- పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించడం.
- ఓటు ప్రాముఖ్యత గురించి తెలుసకోవడం
- వారి తల్లిదండ్రులకు మరియు పొరుగువారికి ఓటు ప్రాధాన్యత పై అవగాహన కలిగించడం.
- **నిర్వహణ తేది : (Date of conducting)**

  25 జనవరి 2022.

.




**కార్యక్రమం వివరణ: (About the program)**

TTWRDC W కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరిపారు.మరియు ఎక్కువ మంది యువ ఓటర్లను , ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

- ఈ సందర్భాన్ని పురస్కరించుకొని తెలుగు విభాగం వారు ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై కవిత పోటీలు ,వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది.
- విద్యార్థులు ఓటింగ్ ప్రాముఖ్యత పై నాటకాన్ని ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛందంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**పాల్గొనిన విద్యార్థులు:**

బిందు

మహాలక్ష్మి

.

గౌతమి

భార్గవి

మౌనిక.

**విద్యార్థి స్పందన:**

విద్యార్థులు ఓటు యొక్క ప్రాముఖ్యత తెలుసుకున్నారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం ఎంత అవసరమో నేర్చుకున్నారు.

ధర్మజుని వాక్చాతుర్యం - విద్యార్థి సంగోష్ఠి: ( students seminar on dharmajuni vakchathuryam)

- **కార్యాచరణ: (activity conducted)**
- విద్యార్థులలో పఠన, లేఖన ,భాషణ, శ్రవణ, గ్రహణ సామర్థ్య పెంపొందించుట
- ప్రాచీన కవులను పరిచయం చేస్తూ భారత విరచిత కవులను, వారి కవిత శైలిని, ప్రత్యేకతను విద్యార్థులకు తెలుపుట
- వాక్కు యొక్క గొప్పతనాన్ని తెలుపుతూ, మాట్లాడే తీరును చక్కని భాషణం ద్వారా పొందే ప్రయోజనాలను ,వాక్చాతుర్యం యొక్క ప్రత్యేకతను విద్యార్థులకు తెలియపరచుట.



- **నిర్వహణ తేదీ: (date of conduction)**

10-02-2022.

- **వివరణ: (about the program)**

.

- M. నిరోష,G . సుజాత -BA ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఈరోజు జరిగిన “ధర్మజుని వాక్చాతుర్యం” అనే పాఠ్యాంశంపై చర్చాగోష్టి లో పాల్గొనడం జరిగింది.
- మహాభారతంను రచించిన కవులలో “నాటకీయత” తన కవితా కవితా ప్రత్యేకతగా కలిగిన తిక్కన యొక్క రచన శైలిని విద్యార్థులు అభినందించారు.
- ఈ పాఠ్యాంశం ద్వారా రాయబారికి ఉండవలసిన వాక్చతుర్య లక్షణాలను, ఏ పనినైనా చక్కబెట్టడంలో వాక్కు యొక్క ప్రత్యేకతను నేర్చుకుంటారు.
- సంపదల కోసం తోటి వారితో పగను పెంచుకోవడం, యుద్ధం చేయవలసి రావడం మొదలగు వాటి వలన ఎటువంటి ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయో ధర్మజుని సంభాషణ ద్వారా విద్యార్థులు తెలుసుకున్నారు.

➢ **నిర్వహించినవారు: (organised by)**

E. భార్గవి (guest lecturer).

➢ **విద్యార్థుల స్పందన: (students response)**

- A.దివ్య -(BA)-మహాభారతంలోని ఈ పాఠ్యాంశం ద్వారా ఏ పనినైనా చక్కబెట్టుకోవడానికి మాట్లాడే విధానం ఎంత గొప్పదో అర్థం చేసుకోగలిగాను.
  - D. రచన (BA)-తోటి విద్యార్థులు పద్యాలను ఆలపిస్తూ పాఠ్యాంశాన్ని చక్కగా బోధించారు. విన్నీ (BA)-ప్రాచీన కవులు ఇతిహాసాలను లోకరీతులను తెలిపే విధంగా ఎంత చక్కగా వివరించారు అర్థం చేసుకోగలిగాను.

**సమ్మక్క సారక్క జాతర- క్షేత్ర పర్యటన.**

- **లక్ష్యము :**
- **ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతర అయినటువంటి సమ్మక్క- సారక్క జాతర ప్రత్యేకతను ,తెలంగాణ సంస్కృతిని ,గిరిజనుల ఆచార సంప్రదాయాలను గురించి విద్యార్థులకు అవగాహన పెంపొందించుట.**
- **నిర్వహణ తేదీ :** 18-02-2022.

.

- **18 ఫిబ్రవరి 2022.**





- **వివరణ :**

- **సమ్మక్క సారలమ్మ జాతర అనేది ములుగు జిల్లా, తాడ్వాయి మండలానికి చెందిన మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఈ జాతర తెలంగాణ రాష్ట్ర సమస్త గిరిజనుల సమారాధ్య దేవతలు, కష్టాలు కడతేర్చే కలియుగ దైవాలుగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్భాందవులుగా, కేవలం తెలంగాణలోనే గాక అఖిల భారత దేశంలోనే వనదేవతలుగా పూజలందుకుంటున్నారీ సమ్మక్క-సారక్క. "దేశంలోనే అతి పెద్ద గిరిజనజాతర"గా గణతికెక్కిన మేడారం జాతర గిరిజన సాంప్రదాయ రీతుల్లో జరుగుతుంది.మన రాష్ట్రము నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, ఒడిషా, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కూడా లక్షల కొద్దీ భక్తులు తండోపతండాలుగా తరలి వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ జాతరను తెలంగాణ ప్రభుత్వం 2014లో రాష్ట్ర పండుగగా గుర్తించింది. గుర్తింపు పొందింది.**

- **మాఘమాసంలో శుద్ధ పౌర్ణమి (పౌర్ణమి) సాయంత్రం సారక్కను (వెర్మిలియస్ రూపంలో) అడవిలోని పొరుగు గ్రామమైన కన్నెబోయినపల్లె నుండి సంప్రదాయబద్ధంగా తీసుకువచ్చి ఒక గద్దెపై ఉంచినప్పుడు అసలు పండుగ**

.

**ప్రారంభమవుతుంది. ఒక చెట్టు కింద లేచిన వేదిక. తదుపరి సూర్యాస్తమయం నాటికి, ప్రధాన దేవత సమ్మక్క (వెర్మిలియన్ రూపంలో) చిలుకలగుట్ట నుండి తీసుకురాబడుతుంది. రెండు గద్దెలు (వేదికలు) విడివిడిగా ఒకటి "సమ్మక్క" దేవత మరియు మరొకటి "సారక్క" దేవత కోసం ఉన్నాయి. పసుపు మరియు వెర్మిలియన్ (పసుపు మరియు కుంకుమ) పూసిన వెదురు కర్రల ద్వారా వారు ప్రాతినిధ్యం వహిస్తారు. సమ్మక్క గద్దెపై ఎప్పటి నుంచో ఒక పెద్ద చెట్టు ఉంది.**

- **తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల మహిళా డిగ్రీ కళాశాల రాజన్న సిరిసిల్ల నుండి తెలుగు విభాగం తరపున కొంతమంది విద్యార్థులు , అధ్యాపకులతో కూడిన బృందం సిరిసిల్ల సమీపంలో ఉన్నటువంటి ఓబులాపురం అనే గ్రామం లో వైభవోపేతంగా నిర్వహిస్తున్న సమ్మక్క సారక్క జాతరకు వెళ్లడం జరిగింది. అక్కడ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని వేలాదిభక్తులు సమ్మక్క సారక్కకు బంగారం రూపంలో బెల్లం సమర్పించడం, ఒడి బియ్యం పోయడం, బోనాలు సమర్పించడం, బండ్ల జాతర నిర్వహించడం ఇతర సాంస్కృతిక కార్యక్రమాలనునిర్వహించడం చూసి పరవశం పొందారు. తెలంగాణ సంస్కృతిలో ప్రకృతికి ఉన్నటువంటి ప్రత్యేకతను స్త్రీని ఆరాధించే ఔన్నత్యాన్ని వీరవనితనం చరిత్ర తెలుసుకున్నారు.**
- **విద్యార్థి స్పందన:**
- **తెలంగాణ ప్రాంతంలోని వీరవనితల యొక్క చరిత్రలను, తెలంగాణ సంస్కృతిని, ఆచార సంప్రదాయాలు ,స్త్రీని ప్రకృతిగా ఆరాధించే ఔన్నత్యాన్ని ,బాంధవ్యాల యొక్క విలువను, జాతరల యొక్క నిర్వహణను, ప్రత్యక్షంగా తెలుసుకున్నటువంటి విద్యార్థినులు ఎంతో పారవష్యాన్ని పొందారు. తెలంగాణ సంస్కృతి పట్ల, విలువల పట్ల అభిమానాన్ని పెంచుకున్నారు.**
-

వ్యాసం -విద్యార్థి సంగోష్ఠి( Student seminar on Essay)

➢ **కార్యాచరణ:** (activity conducted)

విద్యార్థులలో పఠనా, లేఖన, భాషణ, శ్రవణ, గ్రహణ సామర్థ్యాలను పెంపొందించడం.

తెలుగు సాహిత్య రచనలలో వివిధ ప్రక్రియలను పరిచయం చేయడం.

వ్యాసం అనే ప్రక్రియలో పరిణామాలను బోధించడం .

వ్యాసంలో భాషా ప్రయోగాలను ,తెలంగాణ భాషలో వచ్చిన వ్యాసాలను వ్యాసరచయితలను విద్యార్థులకు పరిచయం చేయడం.

.

- **నిర్వహణ తేదీ: (date of conducting)**

10-04-2022.

- **వివరణ**:(explanation about the program)

- సుస్మిత,B. కళ్యాణి అనే విద్యార్థినిలు వ్యాసం అనే అంశం ను పాఠ్యాంశంగా అందరికీ అర్థమయ్యే విధంగా బోధించారు .

మిగతా విద్యార్థులు వ్యాసాలను ఏఏ పేర్లతో పిలుస్తారు అవగాహన చేసుకున్నారు .

వ్యాసం అనే ప్రక్రియకు ఉండే లక్షణాలను తెలుసుకున్నారు .

శిష్ట్లా ఉమామహేశ్వరరావు గారు వ్యాసాన్ని పరిచయం చేశారని, వివిధ దశలలో వ్యాసం అభివృద్ధి చెందిన తీరును, వివిధ రచయితల కృషిని తెలుసుకున్నారు .

వ్యాసంలో భాషా ప్రయోగాల గూర్చి ,అనగా తెలంగాణ భాషలో నలిమెల భాస్కర్ గారు తీసుకువచ్చిన భాషా నిఘంటువును పరిచయం చేసుకున్నారు. స్వతంత్ర ఉద్యమాలకు, సామాజిక ఉద్ధరణ కార్యక్రమాలలో వ్యాసాలు ప్రజలకు ఏ విధంగా ఊపిరి పోసాయో విద్యార్థులు నేర్చుకున్నారు.

- నిర్వహించినవారు:

N.శాలిని (guest lecturer).

- **విద్యార్థి స్పందన: (students response)**

- కళ్యాణి (MPC 3year) -వ్యాసం రాసే పద్ధతులు లక్షణాలు తెలుసుకోవడం ద్వారా నాకు వ్యాసం రాయడంపై అభిరుచి పెరిగింది .
- విజయ (MPC 3year) h-వార్తాపత్రికలలో కూడా వ్యాసాలు ఉంటాయని తెలుసుకోగలిగాను.
- శైలజ (MPC 3year) వ్యాసాన్ని అభివృద్ధి చేయడానికి రచయితలు చేసిన కృషిని నేర్చుకున్నాను.
- మౌనిక(MPC -3year)వ్యాసరచన విధానం తెలుసుకోవడం ద్వారా నేను అనేక వ్యాసరచన పోటీలలో పాల్గొనగలుగుతున్నాను.

**అంబేద్కర్ జయంతి వేడుకలు:Ambedkar jayanti)**

.

**లక్ష్యాలు:**

- విద్యార్థులలో సమానత్వం మరియు సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడానికి.
- అన్ని ప్రాథమిక హక్కులు మరియు విధులను తెలుసుకోవడం.
- వివక్ష మరియు అసమానత లేని సమాజాన్ని సృష్టించడం.

**నిర్వహణ తేది:**

14 ఏప్రిల్ 2022.




**కార్యక్రమ నిర్వహణ:**


TTWRDC W కళాశాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జీవనశైలి, గొప్పతనాన్ని చాటిచెప్పేలా పలు కార్యక్రమాలు నిర్వహించి ఆయన జయంతిని జరుపుకున్నారు. విద్యార్థులు అద్భుత నాటకాన్ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా తెలుగు విభాగం వారు వ్యాసరచన ,వకృత్వం పోటీలు, నిర్వహించారు.

**విద్యా సాంకేతికత ద్వారా – విద్యార్థి సంఘోష్ఠి (seminar by using ICT)**

- **అంశము (Topic)–**
- **సంస్కృత సంధులు**
- **లక్ష్యము**
- భాష విస్తరణకు, భాషాభివృద్ధికి తోడ్పడేవి సంధులు అని తెలుసుకుంటారు.

.

- పద్యాన్ని పూర్తిగా అర్థం చేసుకోవడంలో సంధులు పాత్ర ఎంతో ఉంటుందని విద్యార్థులు గ్రహిస్తారు.
- **నిర్వహణ తేది**
- 20-04-2022



- 
- **అనుసరించిన బోధన పద్ధతులు**
- **ఉదాహరణ పద్ధతి**
- విద్యార్థి తాను ఎంచుకున్న అంశానికి అనుగుణంగా ఉదహరిస్తూ బోధించే పద్ధతి. సహ విద్యార్థునులచే జవాబులు రాబట్టే పద్ధతి.
- **కృత్యాధార పద్ధతి**
- విద్యార్థి శారీరకంగా, మానసికంగా ఆలోచిస్తూ తను ఎంచుకున్న అంశాలను బోధించే పద్ధతి.

.

- చర్చ పద్ధతి
- విద్యార్థులు, ఉపాధ్యాయుడు ఇచ్చిన అంశాల్ని గురించి ఒకరికి ఒకరు చర్చించుకోవడాన్ని చర్చ పద్ధతి అంటారు. ఈ పద్ధతిలో ఉపాధ్యాయుడు కూడా కేంద్రీకృతం అవుతాడు.
- వివరణ
- A.వెన్నెల BCOM-I అంతర్జాల వేదిక ద్వారా సంధులను వివరించింది. ఈ తరగతిలో BCOM-I విద్యార్థినులు పాల్గొన్నారు.
- సంధి అంటే కలయిక.
- "పూర్వస్వరంబునకు పరస్వరంబు ఏకదేశంబగుట సంధి అనంబడు". అనగా పాదంలోని మొదటి పదం చివరి హల్లుకి, రెండవ పదంలోని మొదటి అచ్చు రావడాన్ని సంధి అంటారు.
- విద్యార్థి స్పందన
- G. సంగీత BCOM-I తెలుగు సాహిత్యములో సంధులు, సమాసాలు, ఛందస్సు పాత్ర ఎంతగానో ఉంటుంది.
- B. సరిత BCOM-I projecter ని ఉపయోగిస్తూ class చెప్పడం ద్వారా సులభంగా అర్థమవుతుంది. ఆధునిక పద్ధతులను ఉపయోగించడం నాకు నచ్చింది.

**కార్యక్రమం నిర్వహణ ప్రయోజనంof (program outcomes)**

ICT అనేది రేడియో, టెలివిజన్, సెల్ ఫోన్లు, కంప్యూటర్ మరియు నెట్‌వర్క్ హార్డ్‌వేర్, శాటిలైట్ సిస్టమ్‌లు మొదలైనవాటితో పాటు వీడియో కాన్ఫరెన్సింగ్ మరియు దూరవిద్య వంటి వివిధ సేవలు మరియు ఉపకరణాలను కలిగి ఉండే ఏదైనా కమ్యూనికేషన్ పరికరాన్ని కలిగి ఉండే ఒక వ్యవస్థ.

- ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ కూడా విద్యా వ్యవస్థకు గొప్పగా దోహదపడుతుంది. సమాచారాన్ని కమ్యూనికేట్ చేసే ప్రక్రియలో టాబ్లెట్‌లు, కంప్యూటర్‌లు, డేటా డిస్‌ప్లేలు, ఇంటరాక్టివ్ ఎలక్ట్రానిక్ బోర్డ్‌లు మరియు ఇతరులను ఉపయోగించడం ద్వారా విద్యా సంస్థలు మెరుగైన విద్యా వాతావరణాన్ని అందించే విధానాన్ని ఇది మెరుగుపరుస్తుంది. UNESCO విద్యా వ్యవస్థను అనుసరిస్తుంది, ఇది సమాచార మరియు సమాచార సాంకేతికత ద్వారా మెరుగుపరచబడింది. కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్, సైన్స్ లేదా ఎడ్యుకేషన్ రంగంలో ఉమ్మడి పనిలో ప్రధాన సవాళ్లపై కూడా ఇది దృష్టి పెడుతుంది.

.

# 2020-21 విద్యా సంవత్సరం: (Academic year 2020-2021)

## మాతృభాష తియ్యదనం-తెలుగు భాష దినోత్సవము

**కార్యాచరణ: (Activity conducted)**

- విద్యార్థులలో భాషా యొక్క గొప్పతనం గురించి భాష చరిత్రను గురించి, భాష విస్తృతిని గురించి అవగాహన కల్పించడం.
- కాలానుసారంగా భాషలో జరుగుతున్న మార్పుల్ని తెలియపరుచుట.
- 

➢ **నిర్వహణ తేది: (Date of conducting)**

**29-08-2020**

➢ **వివరణ: (Explanation)**

.

- M. మౌనిక, E. సరిత (MBZC-II YEAR) విద్యార్థులు ఈ రోజు జరిగిన “మాతృభాష తియ్యదనం” అనే అంశంపై  అంతర్జాల విధానంలో చర్చాగోష్టిలో పాల్గొనడం జరిగింది.
- ఈ అంశం ద్వారా భాషకు గల చరిత్రను గురించి దాని ఔన్నత్యాన్ని గురించి విద్యార్థులు తమ తోటి విద్యార్థులకి వివరించారు.
- ప్రతి సంవత్సరం ఆగస్టు 29న తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటారు.
- వ్యవహారిక భాష ఉద్యమానికి ఆద్యులు బహుముఖ ప్రజ్ఞాశాలి **గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి** సందర్భంగా **తెలుగు భాషా దినోత్సవం** జరుపుకుంటారు తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి తెలుగు తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసేందుకు ఆయన ఎనలేని కృషి చేశారు.
- ప్రాచీన, ఆధునిక తెలుగు భాషలో వస్తున్న మార్పులను వాటి లోపాల్ని అవగాహన చేసుకుంటారు.
- ఎందరో కవుల రచనల్ని, నవలల్ని, వివిధ ప్రక్రియలను ఈ అంశం ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుంది.
- “Italian of the East” గా పేరుపొందిన తెలుగు భాషలో ఎన్ని భాషలు కలుస్తున్నాయో తెలుసుకుంటారు.

**నిర్వహించిన వారు:**

**M. సుధా సింధు (**HOD)

**విద్యార్థి స్పందన:**

M.మహేశ్వరి (MBZC-II YEAR)- ఎన్ని  భాషలు నేర్చిన, ఎంత దూరం వెళ్ళిన సొంత భాషను మరవద్దు. తెలుగులో ఎన్ని భాషలు చేరిన దాని ఔన్నత్యాన్ని, దాని అస్థిత్వం ను మరచిపోవద్దు.

M. స్వర్ణలత (MBZC-II YEAR)- ఎన్నో సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు భాషకు, ప్రాచీన హోదా ఏ విధంగా దక్కింది , ఇప్పటికి భాషలో ఎన్ని మార్పులు జరిగాయి, జరుగుతున్నాయి అన్న విషయం తెలుసుకున్నాను.।

## గుడిసెలు కాలిపోతున్నై - విద్యార్థి సంగోష్టి (students seminar on Gudiselu Kalipothunnayi.)

➢ కార్యాచరణ: (Activity Conducted)

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.

.

- విద్యార్థులలో ఆధునిక వచన కవితల్ని గురించి అవగాహన కల్గించుట.
- తెలుగు సాహిత్యములో వచ్చిన ఉద్యమాలను అందులోను, దళిత ఉద్యమ కవుల్ని వారి రచనల్ని పరిచయం చేయుట.

**తేది: 3-10-2020**

**వివరణ:**

B. దివ్య, L. మంజుల (B COM-IIYEAR) ఆధునిక తెలుగు సాహిత్యంలో భాషోద్యమ సాహిత్యాలను అవి రావడానికి గల కారణాలను తెలుసుకుంటారు.

"గుడిసెలు కాలిపోతున్నై" అన్న పేరులోని అంతరార్థాన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తుంటారు.

ప్రక్రియ పరంగా కవులు తీసుకునే వస్తువులను గురించి ఆలోచించే ప్రయత్నం చేస్తారు.

సమాజంలో దళితులు అనుభవిస్తున్న అవమానాలను, సాహిత్య పరంగా అద్దం పట్టే రచన "గుడిసెలు కాలిపోతున్నై"అన్న విషయం పైన అవగాహన కల్గుతుంది.

**నిర్వహించిన వారు: M. సుధా సింధు (HOD)**

**విద్యార్థి స్పందన:**

L. లావణ్య (BCOM-II YEAR) - దళిత బహుజనులనుగురించి చెప్పడం బాగుంది. ఈ పాఠ్యాంశం ద్వారా కులమత భేదాలు ఉండకూడదన్న విషయం తెలుసుకున్నాను.

M. దీపిక (BCOM-II YEAR) ప్రభుత్వ పథకాలు బడుగు బలహీనవర్గాలకు అందేలా ప్రభుత్వమే చోరవ తీసుకోవాలి అని కోరుకుంటున్నాను.

## కవితల పోటీ: (Poetry Competition)

- **లక్ష్యాలు: (Objectives)**

- తెలుగు సాహిత్యంలో ప్రాచీన మరియు ఆధునిక కవిత్వం మరియు వివిధ రకాల ప్రక్రియాల గురించి అవగాహన తీసుకురావడం.


.


- విద్యార్థుల్లో తెలుగు సాహిత్యంలో అభిలాషను పెంపొందించుట.
- 
- **నిర్వహణ తేదీ: (Date of Conducting)**

  01-01-2021.

- **కార్యక్రమం గురించి: (About the Program)**

కవిత్వం మానవ సంస్కృతిలో ముఖ్యమైన భాగం కాబట్టి ఇది ముఖ్యమైనది.  ఇది సాహితీ




ప్రియులను ప్రత్యేకమైనా మార్గాల్లో వ్యక్తీకరించడానికి అనుమతిస్తుంది, ఇది కొన్నిసార్లు పరిస్థితులను స్పర్శిస్తుంది మరియు వేలాది సంవత్సరాలుగా పాఠకులకు స్ఫూర్తినిస్తుంది.

ఇతివృత్తం -**సమరసత సాధనలో సావిత్రిబాయి పూలే.**

పైన పేర్కొన్న సమరసత సాధనలో సావిత్రిబాయి పూలే, స్వామి వివేకానంద దృక్పథంలో దీన జనసేన మరియు శ్రీమద్రామాయణంలో సమరసతా సందేశం ఇతివృత్తంగా సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో అంతర్జాలంలో కవితా పోటీలు నిర్వహించడం జరిగింది.

01జనవరి 2021న సామాజిక సమరసత వేదిక, తెలంగాణా (SAMAJIKA SAMARASATHA VEDIKA, TELANGANA) ద్వారా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లో **రాష్ట్ర స్థాయి కవితా రచన పోటీ** నిర్వహించబడింది. ఇందులో TTWRDC (W) నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ ను ప్రదర్శించి మొదటి మరియు కన్సోలేషన్ బహుమతులను గెలుచుకున్నారు.

.

1.అడెపు కళ్యాణి (MBZC-2)-1PRIZE


2.భూక్య సుశీల (MPCS-2)- కన్సోలేషన్ ప్రైజ్

శ్రీశ్రీ జయభేరి అంతర్జాల వేదిక:(webinar on Jaya bheri )

- **కార్యాచరణ: (Activity conducted)**

- పాండమిక్ కోవిడ్ సమయంలో విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల అవగాహన కల్పించుట.
- తెలుగు సాహితీ ప్రస్థానంలోని ప్రముఖ కవులను గురించి, ప్రఖ్యాత అధ్యాపకుల చేత ప్రత్యేక ఉపన్యాసం ద్వారా వివరింపచేయుట.

- **నిర్వహణ తేదీ: (Date of conducting)**
- **23-01-2021.**
- **పాల్గొన్న విద్యార్థులు: (Students participated).**
- **డిగ్రీ ప్రథమ ,ద్వితీయ సంవత్సరం విద్యార్థులు**.




- **వివరణ:(Explanation).**

.

- పండేమిక్ కోవిడ్ సమయంలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడానికి, పాఠ్యాంశాల పట్ల సరైన అవగాహన కల్పించడానికి, అంతర్జాల వేదికగా ప్రతిరోజు కళాశాల నుండి క్లాసులు నిర్వహించడం జరిగింది.

- కళాశాల వేదికగా నిర్వహించిన అంతర్జాల వేదికలో ముఖ్య అతిథిగా శ్రీ **కె. చంద్రశేఖర రావు గారు** రీసెర్చ్ సూపర్వైజర్ ఓరియంటల్ లాంగ్వేజెస్ ఓయు పాల్గొని **శ్రీశ్రీ జయభేరి** అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

- **శ్రీశ్రీ** అని పిలవబడే **శ్రీరంగం శ్రీనివాసరావు** (ఏప్రిల్ 30, 1910 - జూన్ 15, 1983) ప్రముఖ తెలుగు కవి. విప్లవ కవిగా, సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించినవాడిగా, అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచనల సంఘం స్థాపక అధ్యక్షుడిగా, సినిమా పాటల రచయితగా ,వీరు హేతువాది, నాస్తికుడు..

- జయభేరి కవిత మహాకవి శ్రీశ్రీ రచించిన సుప్రసిద్ధ కవిత. 20వ శతాబ్ది తెలుగు సాహిత్యంలో సుప్రసిద్ధమైన కవితా సంకలనం మహాప్రస్థానంలో ఇది ఒక కవిత.

- **విద్యార్థి స్పందన:(Students Response)**

- నేను సైతం నేను సైతం

ప్రపంచాగ్నికి

సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!

నేను సైతం

విశ్వ వృష్టికి

అశ్రువొక్కటి ధారపోశాను!

అంటూ శ్రీశ్రీ గారి జయభేరి కవిత సంపుటిలోని నేను సైతం నేను సైతం అనే కవితను విని, దాని సారాంశాన్ని గ్రహించి విద్యార్థులు సామాజిక చైతన్యం పట్ల ఎంతో స్ఫూర్తిని పొందారు. శ్రీ శ్రీ కవిత శైలి పట్ల ఆకర్షితులయ్యారు. శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారు వ్యాఖ్యానాన్ని ఆస్వాదించారు.

.

## రుద్రమ దేవి-విద్యార్థి సంగోష్టి : (Students seminar on Rudramadevi)

- కార్యాచరణ: (Acticity conducted)

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- స్త్రీ సాధికారతను, స్త్రీ యొక్క గొప్పతనాన్ని ఈ పాఠ్యాంశం ద్వారా తెలుపుట.
- స్త్రీ అయినప్పటికీ శౌర్య పరాక్రమాలతోఒక రాజ్యాన్ని రక్షించడం, ప్రజల్ని సొంత బిడ్డలా చూడటం శత్రువులని ఎదుర్కోవడం తో పాటు రుద్రమ దేవి  పరిపాలన దక్షతలను అమె వ్యక్తిత్వాన్ని విద్యార్థులకు తెలియపరుచుట.

నిర్వహణ తేది: (Date of conducting)

**23/2/2021**

- వివరణ: (Explaination)

Y. వినిక M. తిరుమల (MPCS). -  విద్యార్థినిలు ఈ రోజు జరిగిన "రుద్రమ దేవి"అనే పాఠ్యాంశం పైన చర్చగోష్ఠిలో పాల్గొనడం జరిగింది.

ఈ పాఠ్యాంశం ద్వారా స్త్రీలు ఎందులో  తక్కువ కాదని, నాటి నుండి నేటి వరకు రాజ్యమును, దేశమును నడిపించడంలో స్త్రీపాత్ర చాలా ఉందని తెలుసుకుంటారు.

దేశం కోసం, ప్రజల కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తులను, అందులోను స్త్రీ మూర్తుల యుద్ధ నైపుణ్యాలను, పోరాట పటిమను గుర్తుచేసుకుంటారు.

నిర్వహించిన వారు:( organised by)

**M.సుధా సింధు (HOD)**

విద్యార్థి స్పందన: (Students Response)

.

K. ప్రత్యూష (MPCS) ఈ పాఠ్యాంశం ద్వారా ఒక స్త్రీ ఎవరితో ఎలా ఉండాలి అన్న విషయం అర్థమైంది. అప్పటికి, ఇప్పటికి, ఎ"స్త్రీ లోకానికి ఒక ఆదర్శం పాత్ర".

G. అనుష (MPCS) ఈ పాఠ్యాంశంలోని "గోనగన్న రెడ్డి" పాత్ర ద్వారా నమ్మిన వారికోసం ప్రాణాలు అర్పించిన త్యాగగునం గొప్పతనం తెలుసుకున్నాను.

**గురుకుల యువకవి సంగమం:Formation og GURUKULA YUVAKAVI SANGAMAM -a online platform for poetry writing.**

- లక్ష్యం: (Objectives)
- విద్యార్థులను తెలుగులో కవిత్వం రాసేలా ప్రోత్సహించడం.
- విద్యార్థుల్లో గల సాహితీ తృష్ణ ను ప్రదర్శింప చేయడం



- **నిర్వహణ తేదీ:( Date of conducting).**

  18 ఏప్రిల్ 2021.

- **కార్యక్రమం గురించి: (About the Program)**
  - విద్యార్థులలో సాహితీ తృష్ణ మెరుగుపరచడం లో కవిత్వం ఒక శక్తివంతమైన బోధనా సాధనంగా ఉంటుంది. ఇది రచయితలు తమ భావోద్వేగాలను వ్యక్తీకరించడానికి మరియు పాఠకులను ఆ భావోద్వేగాలకు సంధానం చేయడానికి అనుమతిస్తుంది. కవిత్వం

.

సౌందర్యానికి లేదా ప్రపంచంలోని అందమైన వాటిని అన్వేషించడానికి కూడా అనుసంధానించబడి ఉంది.

- కవిత్వ రచన భాషా నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది, సృజనాత్మక ఆలోచనను రేకెత్తిస్తుంది, స్వీయ అవగాహనను సృష్టిస్తుంది, చికిత్సా చర్యగా పనిచేస్తుంది, ప్రపంచ వీక్షణలను విస్తరిస్తుంది.
- కవితలు రాయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నందున, కోవిడ్ మహమ్మారి స్థితిలో ఉన్న విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీయడం చాలా అవసరం.. తద్వారా **గురుకుల యువకవి సంగమం** అనే గ్రూప్‌ను ఏర్పాటు చేయడంలో తెలుగు విభాగం, TTWRDC సిరిసిల్ల ఒక అడుగు ముందుకు వేసింది, 22 ట్రైబల్ డిగ్రీ కళాశాలలకు చెందిన యువ రచయితలకు కవితలు రాయడానికి వేదిక. ఇక్కడ తెలుగు శాఖ వారు కవిత్వం రాయడానికి స్ఫూర్తిదాయకమైన చిత్రాన్ని (ప్రేరణాత్మక చిత్రం) అందించారు. 22డిగ్రీ కళాశాల విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు, ఏప్రిల్ 17, 2021న జ**రిగిన ఈ కవితా రచనా పోటీలో ఇవ్వబడిన ప్రేరణనాత్మక** చిత్రానికి కవితార్చన ద్వారా వివిధ కళాశాలల విద్యార్థులు తమ భావాలను వ్యక్తీకరించారు .ఉత్తమ కవితరచనలను ఎంపిక చేసి వివిధ కళాశాలల విద్యార్థులకు 1,2,3 & కన్సోలేషన్ బహుమతికి ఎంపిక చేయబడింది.

.

•


తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల.
సిరిసిల్ల.
తెలుగు విభాగం
ప్రపంచ కవితా దినోత్సవం - చిత్ర కవిత పోటీలు
ప్రశంసా పత్రం

ప్రపంచ కవితా దినోత్సవాన్ని పురస్కరించుకుని తేదీ 17 ఏప్రిల్తై 2021 న తెలుగు విభాగం [illegible] గురుకుల యువకవి సంగమం వేదిక ద్వారా యువకవులను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహిం[illegible] పై మీ కవిత" ద్వారా స్పందనను తెలియచేసిన కుమారి M జ్యోత్స్న ,దేవరకొండ గురుకుల మహి[illegible] కళాశాల, విద్యార్థినీ కవితని ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచినందుకు ఇట్టి ప్రశంసాపత్రం ప్రధా[illegible] చేయనైనది.

అధ్యక్షులు
తెలుగువిభాగం

K.RAJANI
ప్రధానా చార్యులు

1.ఎం జ్యోత్స్న (TTWRDC, దేవరకొండ)

2.టి రాజారాం (TTWRDC కరీంనగర్)

3.బి వెన్నెల (TTWRDC సిరిసిల్ల)

ఈ విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

## విభీషణ శరణాగతి-విద్యార్థి సంగోష్టి( Students seminar on Vibhishana sharanaagathi )

- **కార్యాచరణ: (Activity conducted)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- ఈ పాఠ్యాంశం ద్వారా ద్విపద లక్షణాలను పరిచయం చేయుట.

.

- సంస్కృతంలో వాల్మీకి రాసిన రామాయణమును తెలుగులోకి వివిధ పేర్లతో, వివిధ కవులు అనువదించడం జరిగింది. వారి రామాయణ విశేషాలను,అందులోని సారాన్ని తెలియజెప్పడం.
- "శరణంటూ వచ్చిన శత్రువును కూడ రక్షించడం దైవత్వం" అన్న విషయం తెలుపుట.

➢ **నిర్వహణ తేది: (Date of conducting)**

**25/04/2021**

➢ **వివరణ: (Expanation)**

- దీప్తి, M. లావణ్య ( MBZC-II YEAR) విద్యార్థినిలు ఈ రోజు జరిగిన

"విభీషణ శరణాగతి" అనే పాఠ్యాంశం పైన మాట్లాడారు. ఈ చర్చగోష్ఠిలో MBZC విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

- రామాయణ కథను పండిత పామర జనుల మనస్సుకు నచ్చే విధంగా మలచిన "గోనబుద్ధ రెడ్డి" ఇతర రచనలను కూడా పరిచయం చేసుకుంటారు.
- రాజ్య ధర్మాలను, రాజ్య బాధ్యతలని తప్పి, నియమాలకు అతీతంగా ప్రవర్తించే వారు తోబుట్టువులు అయిన సరే, సహకరించ రాదు అని "విభీషణ" పాత్ర ద్వారా తెలుసుకుంటారు.
- ఇతిహాసాలలో, పురాణాలలో ఉన్న పాత్రలే మన జీవితాలకు ఆదర్శాలు అన్న విషయం తెలుసుకుంటారు.

➢ **నిర్వహించిన వారు:Organised by)**

**M.సుధా సింధు (HOD)**

➢ **విద్యార్థి స్పందన:**

- చిట్టి (MBZC) సంస్కృతంలోని రామాయణాన్ని తెలుగులోకి ఇంత మంది కవులు అనువాదించారన్న విషయం తెలుసుకున్నాను.

.

- సుస్మిత (MBZC) రామాయణ, భారత కథలే మనల్ని మనుషులుగా మార్చేవి. అందులోని నీతి మనకు అర్థం కావడమే కష్టం.

## వచన కవిత - విద్యార్థి సంగోష్టి: (Students seminar on Vachana Kavitha)

➢ **కార్యాచరణ: (Acticity Conducted)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- విద్యార్థులలో వచన కవిత పైన అవగాహన కల్పించుట.
- వచన కవిత అనే ప్రక్రియ తెలుగు భాషకు పరిచయము చేసినటువంటి కవులను గురించి తెలుసుకోవడం.



➢ **నిర్వహణ తేది: (Date of conducting)**

**25/04/2021**

➢ **వివరణ: (Explanation)**

- E.శైలజ, B. అనుష (BA- III YEAR) విద్యార్థులు ఈ అంశం పైన మాట్లాడారు. BA తృతీయ సంవత్సరం విద్యార్థినిలు ఈ చర్చ గోష్టిలో పాల్గొనడం జరిగింది.

.

- తెలుగు సాహిత్యములో "వచన కవిత" అనే ప్రక్రియ ఏ విధంగా ఆవిర్భావం చెందిందో తెలుసుకుంటారు. "వచన కవిత" గురించి పూర్తి అవగాహనకు వస్తారు.
- వచన కవితలో ఎలాంటి అంశాలపై కవులు కవితలు రాసారో, అవి సమాజంలో ఎలాంటి చైతన్యానికి మార్పులకు దారి తీసాయ నెర్చుకుంటారు.
- కవులు రాసిన కవితల తీరును అందులోని చమత్కారాన్ని, గాంభీర్యాన్ని అవగాహన చేసుకుంటారు.

➢ **నిర్వహించిన వారు: (Organised by)**

M.సుధా సింధు (HOD)

➢ **విద్యార్థి స్పందన: (students Response)**

- B. సరిత (BA-III YEAR) వచన కవిత అంటే నాకు ముందు ఎలాంటి అవగాహన లేదు. ఈ పాఠ్యాంశం ద్వారా ఈ ప్రక్రియను గురించి నేను తెలుసుకున్నాను.
- G. మౌనిక (BA-III YEAR) ఈ పాఠ్యాంశం ద్వారా మాలో కూడా కొంత కవితలు రాయాలన్న ఆలోచన కలిగింది.

**అంతర్జాల వేదిక ద్వారా పాఠ్యాంశాల బోధన: (online class using zoom meeting)**

**వక్త (speaker):**

**K భవాని (B Com CA 2).**

**బోధనా అంశం( Topic):**

**వ్యాకరణం -సంధులు .**

**నిర్వహణ తేదీ (Date of conducting)**

**10-05-2021.**


**లక్ష్యము (Objectives):**

**దృశ్య శ్రవణ ఉపకరణాలను ఉపయోగించి వ్యాకరణం – సంధులు అనేపాఠ్యాంశం గురించి ప్రాథమిక భావనలను విద్యార్థులకు అందించడం.**

**పాఠ్యాంశం బోధన లింక్: class link**

**https://youtu.be/itsshzryzi8?feature=shared**

.




**అనుసరించిన బోధన విధానాలు (teaching methods adopted):**

- ➢ **దృశ్య శ్రవణ ఉపకరణాలను ఉపయోగించి నేర్చుకోవడం (Learning by Audio Vedio visuals)**

.

**పాఠ్యాంశాన్ని అర్థవంతంగా బోధించడానికి వివరణలు ,వివిధ ఉదాహరణలు, పద ప్రయోగాలతో కూర్చిన స్లైడ్స్ , ను ప్రదర్శితం చెయ్యడం ద్వారా విద్యార్థులు సులువుగా నేర్చుకుంటారు.**

**మిశ్రిత విద్య(Blended learning)**

బ్లెండెడ్ లెర్నింగ్ అనేది టెక్నాలజీ-మెడియేటెడ్ ఇన్‌స్ట్రక్షన్ .ఇది ఆన్‌లైన్ ఎడ్యుకేషనల్ మెటీరియల్స్ మరియు ఆన్‌లైన్ ఇంటరాక్షన్ కోసం భౌతిక స్థల ఆధారిత క్లాస్‌రూమ్ పద్ధతులతో కూడిన అవకాశాలను మిళితం చేసే విద్య.

బ్లెండెడ్ లెర్నింగ్ (డిజిటల్ ప్రేరిత అభ్యాసం, హైబ్రిడ్ లెర్నింగ్) అనేది సాంకేతికత మరియు డిజిటల్ మీడియాను ,సంప్రదాయ బోధకుల నేతృత్వంలోని తరగతి గది కార్యకలాపాలతో అనుసంధానించే బోధనా పద్ధతి.బ్లెండెడ్ లెర్నింగ్ విద్యా విధానం ద్వారా విద్యార్థులలో స్వీయ-వేగవంతమైన అభ్యాసం కలిగించవచ్చు.

**ఆన్ లైన్ వనరులు: విద్యార్థులు తమ సెమినార్ కోసం ఆన్‌లైన్ డేటాబేస్‌లు మరియు వనరులను ఉపయోగించారు.**

**కార్యక్రమ నిర్వహణ ప్రయోజనం. (Program outcomes):**

**ఆన్‌లైన్ బోధన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ఒకరినొకరు మరింత వ్యక్తిగతంగా తెలుసుకునేలా చేస్తుంది.ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల మధ్య నిజ-సమయ పరస్పర చర్య విద్యార్థులను ప్రశ్నలను అడగడానికి మరియు ఉపాధ్యాయుని నుండి తక్షణ అభిప్రాయాన్ని పొందేందుకు వీలు కల్పిస్తుంది, ఇది విషయంపై లోతైన అవగాహనకు దారి తీస్తుంది. ఈ పరస్పర చర్య విద్యార్థులను తరగతి చర్చలలో పాల్గొనడానికి మరియు వారి అభిప్రాయాలు మరియు ఆలోచనలను పంచుకోవడానికి, విమర్శనాత్మక ఆలోచన మరియు సహకార అభ్యాసాన్ని ప్రోత్సహించడానికి ప్రోత్సహిస్తుంది. ఆన్‌లైన్‌లో ముఖాముఖి నేర్చుకోవడం వల్ల సమయాన్ని ఆదా చేయడం మరొక ముఖ్యమైన ప్రయోజనం. ఈ విధానం ద్వారా భౌతిక తరగతి గది అవసరాలు ,రవాణా ఖర్చులు, స్టడీ మెటీరియల్ వంటి వాటి విషయంలో ఖర్చులను తగ్గించవచ్చు.**

.

# ACADEMIC YEAR 2019-2020

తెలంగాణ భాషా దినోత్సవం (Telangana Language day)

- **లక్ష్యం**: (Objectives )

తెలంగాణ భాషా మాండలికం మరియు అస్తిత్వంపై అవగాహన కల్పించడం.

- **నిర్వహణా తేది: (Date of conducting)**

09-09- 2019

కాళోజీ నారాయణరావు జయంతి నిర్వహణా వేడుకలు




- **నేపథ్య వివరణ: (theme of programme)**

- భారతదేశంలోని తెలంగాణలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకుంటారు.
- ప్రముఖ రచయిత, తెలంగాణ కవి కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా ఈ తేదీని ఎంచుకున్నారు.

.

- తెలంగాణ ప్రభుత్వం తెలంగాణా యాసను మెరుగుపరచడానికి నిధులు మరియు అవార్డులను అందిస్తుంది.
- ప్రజా కవి రఘువీర్ నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాస రామ్ రాజా కాళోజి -రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. పుట్టుక చావులు కాకుండా బతకంతా తెలంగాణకి ఇచ్చిన మహనీయుడు. వైతాళికుడు.
- కాళోజి నిజాం దమననీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతడు కలం ఎత్తాడు.
- అతడు స్వాతంత్ర సమరయోధుడు.
- తెలంగాణ ఉద్యమకారుడు.
- అతను 1992లో పద్మ విభూషణ్ పొందాడు.
- తెలంగాణ తొలిపొద్దు కాళోజీ .
- **అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి ,అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు** అని సగర్వంగా ప్రకటించి ,ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజి నారాయణరావు.
- ఈ రోజు కాళోజీ జయంతి కాబట్టి ఈ రోజు ప్రాముఖ్యతను తెలియజేసేందుకు కళాశాలలోతెలుగు విభాగం వారు సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాండలిక భాషా ఉద్యమ పితామహుడు గా కాళోజీ గారిని పిలుస్తారు.
- ఈ సందర్భంగా కాళోజీ తెలంగాణ సాహిత్య పునరుజ్జీవనానికి చేసిన కృషిని, తెలంగాణ భాషా ఉద్యమం కోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులకు తెలియజేశారు.
- విద్యార్థులకు తెలంగాణ సాహిత్యం, తెలంగాణ కవుల గొప్పతనాన్ని తెలియజేశారు.

➢ **విద్యార్థుల స్పందన: (student's response)**

**తెలంగాణా భాష అస్తిత్వం,** మాధుర్యం గుర్తించి విద్యార్థులు ఆ భాషలో కవితలు కథలు రాయడానికి ఉత్సుకత ప్రదర్శించారు.

గొడగూచి- విద్యార్థి సంగోష్టి(student seminar on Godaguchi)

➢ **కార్యచరణ: (activity)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.

.

- విద్యార్థినిలో “ద్విపద” పద్య లక్షణాలను గూర్చి అవగాహన ఏర్పర్చుట.
- ప్రాచీన కవులను పరిచయం చేయుట.



- **నిర్వహణా తేది: (Date of conducting)**

19-09-2019.

- **వివరణ: (Explanation )**

- B.శిరీష, M.అఖిల, P.అంజలి-(MPCS ద్వితీయ సంవత్సరం) విద్యార్థినిలు ఈ రోజు జరిగిన “గొడగూచి “ అనే పాఠ్యాంశం పై చర్చా గోష్ఠిలో పాల్గొనడం జరిగింది.
- ఈ పాఠ్యంశం ద్వారా విద్యార్థినులు ప్రాచీన కవులు వారి రచనా విశేషాలు నేర్చుకుంటారు.
- తెలుగులో అత్యధిక ప్రక్రియలను కనుగొన్న స్వతంత్ర కవి పాల్కురికి సోమన గురించి నేర్చుకుంటారు.
- తెలంగాణ తొలి కవిగా పేరొందిన సోమన యొక్క వివిధ రచనలను తెలుసుకుంటారు.
- ద్విపద ప్రక్రియ ప్రత్యేకతను తెలుసుకుంటారు.
- గొడగూచి యొక్క ముగ్ధత్వ భక్తిని గురించి తెలుసుకుంటారు.

**నిర్వహించిన వారు :**

.

M. సుధాసింధు (HOD)

- **విద్యార్థి స్పందన: (Students Response)**

B. రేవతి (MPCS-II) -ఈ పాఠ్యాంశం ద్వారా తెలుగు సాహిత్యములో ద్విపద ప్రక్రియ, ద్విపద లక్షణాలు ఉన్నాయని తెలుసుకున్నాను.

B. కవిత (MPCS-II)- భగవంతుడి పై భక్తిని చూపడంలో చిన్న, పెద్ద, ఆడ,మగ , ముసలి అనే తారతమ్యం ఉండదని, కల్మషం లేని మనస్సే గొప్ప భక్తిమార్గం అని తెలుసుకున్నాను.

B. లావణ్య (MPCS-II) -ఈ పాఠ్యాంశం ద్వారా పాల్కురికి సోమనాధుడు రచనల్ని గురించి, తెలుగులోనే కాకుండా ఇతరత్రా భాషలో రచించిన రచనల్ని వాటి విశిష్టతను తెలుసుకున్నాను.

## బతుకమ్మ పండుగ వేడుకలు:

- **కార్యాచరణ: (Activity)**

తెలంగాణ పండుగలు, సంస్కృతిపై ,ఆచార సంప్రదాయాలు ను విద్యార్థులకి అవగాహన కల్పించుట.

- **తేదీ: (Date of conducting)**

**27-09-2019**




కళాశాలలో బతుకమ్మ పండుగ నిర్వహణ

- **వేడుకల నిర్వహణ:( Programme conducting)**

.

- పూలనే దేవతగా కొలిచే అపురూ అపురూపమైన పండుగ బతుకమ్మ.
- ప్రకృతిని ఆరాధిస్తూ, పుడమితల్లి గొప్పదనాన్ని కీర్తిస్తూ మురిసిపోయే క్షణాలకు వేదిక .
- తెలంగాణ అస్థిత్వానికి ,సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా భావించే బతుకమ్మ పండుగ తొమ్మిది రోజుల పాటు జరుగుతుంది .బతుకమ్మ సంబరాలు ప్రతి ఏటా ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తారు.
- బతుకమ్మ అనేది తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల మహిళలు జరుపుకునే హిందూ పూల పండుగ.
- ప్రతి సంవత్సరం ఈ పండుగను శాతవాహన క్యాలెండర్ ప్రకారం పిత్ర అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు, ఇది సాధారణంగా గ్రెగోరియన్ క్యాలెండర్ యొక్క సెప్టెంబర్-అక్టోబర్ నెలలతో సమానంగా ఉంటుంది.
- ఈ సందర్భంగా TTWRDC (W)కళాశాలలో తెలుగు విభాగం వారు 27 సెప్టెంబర్ 2019లో బతుకమ్మ పండుగను నిర్వహించారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరూ పాల్గొని రకరకాల పూలతో బతుకమ్మను సిద్ధం చేసి,బతుకమ్మ పాటలతో ఆడుతూ పాడుతూ ఉల్లాసంగా గడిపారు.

➢ **విద్యార్థుల స్పందన: (Students Response )**

M.అఖిల(MPCS 2) - రకరకాల పూలతో బతుకమ్మను పేర్చడం లోని మధురానుభూతిని విద్యార్థులు ఆస్వాదించాను.

A రమ్య (B Com 2)- బతుకమ్మ పండుగ నిర్వహణలో గల చారిత్రక అంశాలను గుర్తించాను.

M.సుస్మిత(MZC3) –జానపదుల జీవన విధానాన్ని బతుకమ్మ పాటల ద్వారా నేర్చుకున్నాను.

## ఎంకన్న - విద్యార్థి సంగోష్ఠి (student seminar on Enkanna)

➢ **కార్యాచరణ: (Activity)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- తెలంగాణ భాష మాధుర్యాము, యాస, సంస్కృతి పై అవగాహన కల్పించుట.

.

- తెలుగు సాహిత్యములో రచయిత్రులను , వారి రచనలను పరిచయం చేయుట.



➢ **నిర్వహణా తేది: (Date of Conducting)**

04-11-2019.

➢ **వివరణ:(Explanation)**

- D. అర్చన, B.అపర్ణ, (BCOM మొదటి సంవత్సరం) విద్యార్థినిలు ఈ రోజు జరిగిన "ఎంకన్న" అనే పాఠ్యాంశంపై చర్చా గోష్టిలో పాల్గొన్నారు.
- ఈ అంశం ద్వారా విద్యార్థినులు తెలంగాణ భాష ప్రత్యేకతను, భాష వైవిధ్యాన్ని నేర్చుకుంటారు.
- గ్రామీణ ప్రజ జీవన విధానాన్ని, మూగ జీవులపై వారికి ఉన్న అనురాగాన్ని గురించి తెలుసుకుంటారు.
- ఈ పాఠ్యాంశంలో ఉన్న పాత్రల ద్వారా ఆదర్శ ప్రేమను లోకానికి చాటే విధానాన్ని నేర్చుకుంటారు.
- తెలంగాణ భాషలోని సామెతలను, నుడికారాలు, పలుకుబల్లను వాటిని వాడే తీరు తెన్నులను నేర్చుకుంటారు.

➢ **నిర్వహించిన వారు: (Organised by)**

**M. సుధా సింధు(HOD)**

.

➢ **విద్యార్థి స్పందన: (Students Response)**

- B. అనిత (bcom -2) తెలంగాణ భాషను సాహిత్యంలో వాడటం గొప్పగా అనిపించింది. తెలియని పదజాలాన్ని ఈ పాఠ్యాంశం ద్వారా నేర్చుకున్నాను.
- G. ప్రిన్సి (bcom 2) తెలుగు సాహిత్యంలో రచన పరంగా ఆధునిక కాలంలో రచయిత్రులను పరిచయం చేయడం నాకు నచ్చింది.
- R. చందన (bcom -2) మనుషులకి, మూగ జీవులకి మధ్య ఉన్న అనురాగాన్ని వైవిధ్యంగా వర్ణించడం, మూగ జీవుల ప్రేమ ద్వారా లోకానికి ఒక మంచి సందేశం అందిందని నేను అనుకుంటున్నాను.

## సావిత్రి బాయి ఫులే జయంతి:

**లక్ష్యము**:

సావిత్రి బాయి ఫులే జయంతి ద్వారా స్త్రీ విద్యకు, స్త్రీ సాధికారత కోసం అమె చేసిన కృషి , త్యాగాన్ని , ఎదుర్కొన్న ఒడిదుడుకులను విద్యార్థులకు తెలియచేయడం.





**నిర్వహణ తేదీ:**

.

03-01-2020.

**కార్యక్రమ వివరణ:**

సావిత్రి బాయి ఫులే భారతదేశంలో మహిళల విద్యకు మరియు సామాజిక పునరుజ్జీవనానికి గొప్ప కృషి చేసిన మహానుభావులు. ఆమె ఆశయాలు, త్యాగాలు మరియు విజయాలను స్మరించుకోవడం చాలా ప్రాముఖ్యమైనది.

ఈ సందర్భంగా, TTWRDC W, సిరిసిల్ల కళాశాలలో ఆమె జీవితం, కృషి మరియు సమాజానికి ఆమె చేసిన సేవలను గురించి చర్చించడానికి, కవితలు పఠించడానికి మరియు అనేక కార్యక్రమాలు నిర్వహించారు .సావిత్రి బాయి ఫులే జీవిత చరిత్రను వివరించే ప్రసంగం,నృత్యాలు, పాటలు మరియు నాటకాలు ,సావిత్రి బాయి ఫులే గారి చిత్రపట ప్రదర్శనలు మరియు ఆడియో విజువల్ ప్రదర్శనలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

**కార్యక్రమం నిర్వహణ ప్రయోజనం:**

సావిత్రిబాయి పూలే జీవిత విశేషాలను ,ఆమె ఎదుర్కొన్న ఒడిదుడుకులను, సవాళ్లను అధిగమించిన జీవన విధానాన్ని అన్నిటిని తెలుసుకున్న విద్యార్థులు ఎంతో స్ఫూర్తిని పొందారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం: (National Voters day)

**లక్ష్యము**:

విద్యార్థులకుఎన్నికల పట్ల అవగాహనమరియు భాగస్వామ్యాన్ని చేయడం

.

పోలింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించడం.

ఓటు ప్రాముఖ్యత గురించి తెలియజేయడం.

ఈ కార్యక్రమం గురించి తల్లితండ్రులు మరియు పొరుగువారికి అవగాహన కల్పించడం.




నిర్వహణ తేదీ:

25-01-2020

**కార్యక్రమ నిర్వహణ:**

TTWRDC W, సిరిసిల్ల కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకున్నాము మరియు ఎక్కువ మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి విద్యార్థులు ప్రాముఖ్యత ఓటుపై నాటకాన్ని ప్రదర్శించారు. గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ చేపట్టారు.

**పాల్గొన్న విద్యార్థులు:**

.

బిందు,మహాలక్ష్మి, గౌతమి,భార్గవి,మౌనిక(BZC &MZC1)

**విద్యార్థి స్పందన:**

ఓటర్ల దినోత్సవం సందర్భంగావిద్యార్థులు ఒక స్కిట్ ప్రదర్శించారు మరియు ఓటు యొక్క ప్రాముఖ్యత మరియు మంచి రాజకీయ నాయకుడిని ఎలా ఎంచుకోవాలి అనే దాని గురించి జ్ఞానాన్ని పొందారు…

## గుణనిధి- విద్యార్థి సంగోష్టి (student seminar on Gunanidhi katha)

- **కార్యాచరణ: (Activity)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.



- విద్యార్థులకు చెడు వ్యసనాల ద్వారా జీవితం ఏవిధంగా దుర్లభం అవుతుందో ఈ పాఠ్యాంశం ద్వారా తెలుపుట.
- అందివచ్చిన అవకాశాలను సద్వినియోగ పరుచుకోక సమయాన్ని వృథా చేస్తూ కాలం
- గడుపుతుంటె సమాజంలో తన అస్థిత్వం ఏవిధంగా ఉంటుందో చిన్న ఆలోచన కల్గించుట.

.

ప్రాచీన కవులను పరిచయం చేయుట.

- **నిర్వహణ తేదీ: ( Date of conducting)**

12 ఫిబ్రవరి 2020.

- **వివరణ: (Programme Explanation)**

- శ్యామల ( B ComCA),శివాని (BA )ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలు ఈరోజు జరిగిన గుణనిధి అనే పాఠ్యాంశం లో చర్చాగోష్టి లో పాల్గొనడం జరిగింది.
- ఈ పాఠ్యాంశం ద్వారా వ్యసనాలకు బానిసైన వ్యక్తి జీవితం చివరికి ఏమవుతుందో అన్న విషయాల్ని నేర్చుకుంటారు .
- శ్రీ నాథుడు సీస పద్యాలను అధికంగా వాడిన కవి అని చాటుపద్య సృష్టికర్త అని ఈ పాఠ్యాంశం ద్వారా తెలుసుకుంటారు.
- శ్రీనాధుని రచనలను అతని సాహిత్య సేవను అవగాహన చేసుకుంటారు.

- **నిర్వహించిన వారు: ( Organised by )**

S జయశ్రీ .(గెస్ట్ లెక్చరర్)

- **విద్యార్థుల స్పందన: (Students Response)**

- B మౌనిక(B ComCA 2) - ఈ పాఠ్యాంశం ద్వారా విద్య యొక్క ఔన్నత్యాన్ని, సమాజంలో విద్యార్థి దశలో ఉండవలసిన తీరును బోధించడం బాగుంది.
- A అఖిల (BA 2)- విద్యార్థులు బోధించిన విధానం వాక్చాతుర్యం బాగుంది. సందర్భానుసారం మధ్య మధ్యలో సామెతలు వాడుక నచ్చింది.
- B సౌమ్య (BA) -తెలిసిన విషయాలైనప్పటికీ దానిలో మరిన్ని అంశాలు చేర్చి చెప్పడం బాగుంది.

## మామిడి పండు- విద్యార్థి సంగోష్టి (students seminar on Mamidipandu)

.

- **కార్యాచరణ: (Activity conducted)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- విద్యార్థులలో వ్యాస పరిచయం దాని లక్షణాలను గురించి అవగాహన కల్గించుట.
- తెలుగు సాహిత్యములో ఆధునిక కవులను పరిచయం చేయుట.

- **నిర్వహణ తేదీ: ( Date of conducting):**

**21-02-2020.**



- **వివరణ: (explanation)**

- G. సోనా, B. శిరీష, R. కావ్య (BA-I YEAR) ఈ రోజు జరిగిన మామిడి పండు అనే పాఠ్యాంశం పై చర్చా గోష్టిలో పాల్గొనడం జరిగింది.
- ఈ పాఠ్యాంశం ద్వారా ఆధునిక కవులను, తెలంగాణ కవులను, వారి రచనలను తెలుసుకుంటారు.
- ఆధునిక సాహిత్యంలో వచ్చిన ప్రక్రియలను వాటి లక్షణాలను తెలుసుకుంటారు.
- సాహిత్య సేవకు వచ్చే అవార్డులను (కేంద్రసాహిత్య అకాడమి, జ్ఞానపీఠ అవార్డు) గురించి పరిచయం చేసుకుంటారు.

- **నిర్వహించిన వారు: (Organised by)**

B **S. జయశ్రీ (guest lecturer)**

.

➢ **విద్యార్థి స్పందన (students Response)**

- M. అశ్విని (BA-I YEAR) ఈ అంశం ద్వారా తెలంగాణలోని ఒక గొప్ప కవిని, వారి రచనలను, వారికి వచ్చిన అవార్డులను తెలుసుకుంటారు.
- G. ప్రత్యూష (BA-YEAR) అతి చిన్న విషయాన్ని కూడా ఒక పాఠ్యాంశంగా పెట్టడం, అందులోని రచన మాధుర్యాన్ని మాకు రుచి చూపడం నచ్చింది.
- M. సంధ్య (BA-YEAR) "కాదేదీ కవితకు కానర్హం" అన్నట్టు ఏ వస్తువు పైన అయినా రచన చేయవచ్చు అన్న విషయం ఈ పాఠ్యాంశం ద్వారా అర్థమైంది.

**శతక కవుల పరిచయం- విద్యార్థి సంఘోష్టి చార్ట్ ద్వారా వివరణ.(Explanation of the topic by chart)**

- **లక్ష్యం**

ప్రాచీన సాహిత్యంలో 11 శతాబ్దం నుండి 17 శతాబ్దం వరకు ఉన్న శతక కవుల్ని పరిచయము చేసుకుంటారు.

భక్తిని ప్రధాన వస్తువుగా తీసుకొని వచ్చిన మొదటి శతక కవి పాల్కురికి సోమన రచన వైవిధ్యాన్ని తెలుసుకుంటారు.

శతక పద్యాలకు ఉన్న లక్షణాల్ని, కవి పద్యాన్ని మలిచే తీరును అవగాహన చేసుకుంటారు

.



**నిర్వహణ తేది**

- 12-03-2020
-
- **అనుసరించిన బోధన పద్ధతులు**

**ఉపన్యాస పద్ధతి**

భాషా నైపుణ్యాలు, వాక్చాతుర్యం, సమయస్ఫూర్తి, వేదిక పైన ఉండాల్సిన తీరు మొదలగునవి ఈ పద్ధతిలో కనిపిస్తాయి.

**ప్రదర్శన పద్ధతి**

.

విద్యార్థి తాను చెప్పలనుకునే అంశాలను పోస్టర్ ద్వారా కాని, ఇతర బోధనోపకరణల ద్వారా కాని సహవిద్యార్థులకు అర్థమయ్యేలా చెప్పడం.

**ప్రశంస పద్ధతి**

కవులను వారి రాసిన రచనలను ప్రశంసిస్తూ బోధించే పద్ధతి.

- **వివరణ**

M. నిరోష, D. శ్రావణి BA మొదటి సంవత్సరపు విద్యార్థులు ఈ అంశాల్ని గురించి బోధించారు. మొదటి సంవత్సరపు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శతక కవులు (12 శతాబ్దం) మొదట తమ రచనల ద్వారా భక్తిని ప్రసారం చేసుకుంటు వచ్చిన , అది రాను రాను (17 శతాబ్దం) సమకాలీన ప్రజల జీవన విధానాన్ని గురించి తెలియ చెప్పేదిగా మారింది.

వేమన, బద్దెన, ఏనుగు లక్ష్మణ కవి మొదలగునవి వారు ముక్తక పద్య రచన చేసుకుంటు సమాజంలో జరిగే అంశాల్ని బోధించారు.

- **విద్యార్థి స్పందన**

B. విశాల BCOM-I చిన్నప్పటి నుండి "సుభాషితాలు" అన్న పాఠ్యాంశాల ద్వారా పద్యాలు వింటున్నాం. శతక కవి అనగానే అందరికి గుర్తుకు వచ్చే గొప్ప కవి అంటే వేమన.

M. ప్రవీణ life science-I సమాజాన్ని సూటిగా ప్రశ్నించే తత్వం శతకల్లో ఉంటుంది.

భాషా మీద పట్టు ఉంటే కవితల లాగే శతక రచన చేయవచ్చు.

## గంగిరెద్దు - విద్యార్థి సంగోష్టి students seminar on Gangireddu

- **కార్యాచరణ: (Activity Conducted)**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.
- విద్యార్థులలో అంతరించిపోతున్న జానపద- కళలను గురించి అవగాహన కల్గించుట.
- తెలుగు సంస్కృతికి అద్దం పట్టే మరిన్ని జానపద కళలను పరిచయం చేయుట.

.



- **నిర్వహణ తేది: (Date of conducting)**

**21-3-2020**

- **వివరణ**:( Explanation)

- E. శైలజ, B. జ్యోతి (BA-I YEAR) ఈ రోజు జరిగిన గంగిరెద్దు అనే పాఠ్యాంశం పై చర్చా గోష్టిలో పాల్గొనడం జరిగింది.
- ఈ పాఠ్యాంశం ద్వారా భాషలోని వైవిధ్యాన్ని, నుడికారాలను, పలుకుబడుకను నేర్చుకుంటారు.
- ఈ పాఠ్యాంశం ద్వారా ప్రకృతిలో ఉన్న మూగజీవుల పైన మనిషి ఆధారపడే తీరును గంగిరెద్దు విన్యాసాలను తెలుసుకుంటారు.
- ఈ పాఠ్యాంశం ద్వారా గంగిరెద్దులా వాడు గంగిరెద్దును  అలంకరించిన తీరును , అంతరించిపోతున్న ఒక వృత్తిని, కళవైభవాన్ని తెలుసుకుంటారు.

- **నిర్వహించిన వారు:  (organised by)**

**M. సుధా సింధు (HOD)**

- **విద్యార్థి స్పందన: (Students Response)**

- B.శిరీష (BA-I YEAR) జానపద కళల్ని గుర్తుచేయడం అందులోను నిత్యం కనబడే “గంగిరెద్దు” ను విశేషంగా వర్ణించడం నచ్చింది.

.

- G. అంకిత (BCOM-I YEAR) గంగిరెద్దు పాఠ్యాంశం ద్వారా తెలుగు పండగలను మరోసారి గుర్తుచేసుకోవడం, ఆరోజు చేసుకునే పిండి వంటలను వర్ణించడం బాగుంది.
- లక్ష్మీ ( MPCS) గంగిరెద్దు విన్యాసాలు మాఊర్లో నిత్యం చూస్తుంటాను. ఇది ఒక కులానికి సంబంధించినదని, ఆ కులము ఆశ్రిత కులాలని తెల్సుకున్నాను.
- గ్రామ విద్యా కేంద్రం: (Village Learning Center)
-
- **కార్యక్రమం తేదీ: (About the program)**
- 19-05-2020
-
- **ఛాత్రోపాధ్యాయులుగా విద్యార్థులు☹Student Teachers)**
- **సి.హెచ్.సుప్రియ (**ఎంపీసీ-2వ సంవత్సరం)
-

.



- 
- 
- **నిర్వహణ స్థలం☹ Place of conducting)**
- (లాక్‌డౌన్ సమయంలో విద్యార్థుల ఇంటి వద్ద): మహదేవ్ పూర్, జయశంకర్ భూపాలపల్లి
- 
- **అనుసరించిన పద్ధతి: (Methodology Adopted)**
- బోధన ద్వారా నేర్చుకోవడం.Learning by Teaching
- 

.

- **కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత: (Importance of the program)**
-
- పండెమిక్ కోవిడ్ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లలకు నిరంతర విద్యను అందించడం ద్వారా లాక్‌డౌన్ కాలంలో విలేజ్ లెర్నింగ్ సెంటర్ కీలక పాత్ర పోషిస్తుంది.  ఇదివిద్య అభ్యసనం లో ఏర్పడిన లోటును,నష్టాన్ని నివారించడంలో సహాయపడుతుంది, విద్యాపరమైన పురోగతిని ప్రోత్సహిస్తుంది .మరియు  విద్య, జ్ఞాన సముపార్జన లో ఏర్పడిన అనిశ్చితి పోగొట్టి సాధారణ స్థితిని అందిస్తుంది. అదనంగా, ఇది సామాజిక పురోగతిని ప్రోత్సహిస్తుంది. స్థానికంగా ఉన్నటువంటి యువ విద్యార్థులకు సమాజ మార్పులోఅధికారం ఇస్తుంది మరియు సవాలు సమయాల్లో కూడా విద్య యొక్క ప్రాముఖ్యతను ప్రాథమిక హక్కుగా అందించడంలో తోడ్పాటు ఇస్తుంది.
-
- **విలేజ్ లెర్నింగ్ సెంటర్ (VLC) గురించి: (About Village Learning Center)**
-
- లాక్డౌన్ సమయంలో విద్యార్థి సుప్రియ  నేతృత్వంలో మహదేవ్‌పూర్, కాలేశ్వరంలోని విలేజ్ లెర్నింగ్ సెంటర్ అంకితభావం మరియు సమాజ మద్దతును ఉదహరించింది.సుప్రియ యొక్క విద్య బోధన ప్రయత్నాలు పిల్లలకు విద్యార్జనలో సవాళ్లను సులభతరం చేశాయి, సవాలు సమయాల్లో అంతరాన్ని తగ్గించాయి.  ఈ చొరవ మారుమూల ప్రాంతాలలో కూడా విద్యను పొందేలా చేయడంలో అట్టడుగు స్థాయి కార్యక్రమాల శక్తిని ప్రదర్శించింది.

# 2018-2019 విద్యా సంవత్సరం (Academic Year 2018-19)

.

## 1.కాళోజీ జయంతి వేడుకలు నిర్వహణ: (Celebration of Kaloji Jayanthi)

- **లక్ష్యము (Objectives):**

తెలంగాణ భాష మరియు అస్తిత్వ ప్రాముఖ్యతపై విద్యార్థులకి అవగాహన కల్పించడం.

- **నిర్వహణా తేది: (Date of Conduction)**

9 -09- 2018.

- **కార్యక్రమ నిర్వహణ : (programme conducting)**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9వ తేదీన "తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవం" జరుపుకుంటారు. తెలంగాణ రచయిత కాళోజీ నారాయణరావు 100 వ జయంతిని పురస్కరించుకుని ఈ తేదీని ఎంచుకున్నారు. ఆయన తెలంగాణకు చెందిన ప్రముఖ రచయిత, కవి మరియు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మార్గదర్శకుడు.



కవి కాళోజీ జయంతిని పురస్కరించుకుని మన తెలంగాణ రాష్ట్రం సెప్టెంబర్ 9వ తేదీని **తెలంగాణా భాషా దినోత్సవంగా** ప్రకటించింది."అవని పై జరిగే అవకతవకలకు ఎందుకో నా హృదిని ఇన్ని ఆవేదనలు" అంటూ

.

సమకాలీన సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని, వాటిని అధిక్షేపిస్తూ అవన్నీ "**నా గొడవ**"గా స్పందించారు. సమాజంలో సమస్యలపై కవితల తూటాలు చిందించారు.

**పుట్టుక నీది.. చావు నీది ... బతుకంతా దేశానిది....** అంటూ వందేళ్ల కిందట పుట్టి , వెయ్యేళ్లకు సరిపడా మెదళ్లను కదిలించిన ఈ శతాబ్దపు మేటికవి కాళోజీ నారాయణ రావు.నిజాం ముష్కరపాలనకు సమాజంలోనీ కుళ్లు, కుతంత్రాలకు వ్యతిరేకంగా గళమెత్తిన సామాజిక కవి కాళోజీ నారాయణరావు.

ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల(TTWRDC w),తంగళ్ళపల్లి యందు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు "**మాతృభాష ప్రాముఖ్యత"** అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

- **విద్యార్థుల స్పందన: (students Response)**

**తెలంగాణా భాష అస్తిత్వం కోసం,** కాళోజి నారాయణరావు గారు చేసిన కృషిని తెలుసుకుని విద్యార్థులు మాండలిక భాష మాధుర్యాన్ని గుర్తించారు. తెలంగాణ భాష గొప్పతనాన్ని ప్రతిబింబించేలా విద్యార్థినిలు కవితలు రాశారు .పాటలు పాడారు .కాళోజి జీవిత విశేషాలను ,రచనలను, ఔన్నత్యాన్ని వివరించేలా ప్రసంగాలు చేశారు. **పండితుల భాషలో కాకుండా సామాన్యుని భాషలో రచనలు చేసే వీర తెలంగాణ నాది** అని నినదించిన ప్రజా కవి కాళోజి తెలుగు పట్ల, తెలంగాణ భాష పట్ల అంతలేని ప్రేమను కనబరిచిన విధానాన్ని తెలుసుకొని స్ఫూర్తిని పొందారు.

.వార్తాపత్రిక పఠనము: (News paper reading)

- లక్ష్యము: (Objectives)

విద్యార్థుల యొక్క పఠన , భాషణ ,శ్రవణ లేఖన గ్రహణ నైపుణ్యాలను పెంపొందించుట విద్యార్థులు వార్తా పత్రిక చదివిన చేయుట విశ్లేషించేలా చేయుట.

నిర్వహణ తేదీ**: (date of conducting)**

12-10-2018

.

**పాల్గొన్నవారు : (Students participated)**

**MPCS 1st YEAR students**

**అనుసరించిన బోధనా విధానం: (Teaching methods adopted)**

- **పఠన పద్ధతి:**
- Poetry must be read,but not taught అని అభిప్రాయానికి ప్రతిబింబం అని చెప్పదగిన పద్ధతి పఠన పద్ధతి కేవలం పద్యాన్ని పఠించడం ద్వారా విద్యార్థులకు పద్యభావాన్ని అవగతం చేయించవచ్చు. విద్యార్థి స్వయంగా పద్యాన్ని చదువుతూ నేర్చుకుంటారు.
- **ఉపన్యాస పద్ధతి:**
- ఉపన్యాసం అనేది ఒక నిర్దిష్ట విషయం గురించి సమాచారాన్ని అందించడానికి లేదా బోధించడానికి ఉద్దేశించిన మౌఖిక బోధన ప్రదర్శన పద్ధతి, ఉదాహరణకు ఒక విస్తృత సమాచారం, చరిత్ర, నేపథ్యం, సిద్ధాంతాలు మరియు సమీకరణాలను తెలియజేయడానికి ఉపన్యాసాలు ఉపయోగించబడతాయి.
- **ప్రశంసనా పద్ధతి:**
- విద్యార్థి అంశంలోని విషయాన్ని రాసిన కవి లేదా రచయితను లేదా సందర్భాన్ని ప్రశంసిస్తూ చెప్పే పద్ధతి.

**వివరణ పద్ధతి:**

బోధించే పాఠ్యాంశానికి సంబంధించి రచయిత యొక్క జీవిత విశేషాలు, అంశం యొక్క పూర్వకథ మరియు పరకథ, అదనపు సమాచారం మొదలగు అంశాలను వివరిస్తూ బోధించే పద్ధతి.

**చర్చా పద్ధతి:** పాఠ్యాంశాన్ని బోధిస్తున్న విద్యార్థిని ముందుగా చర్చను ప్రారంభించి, దాని సారాంశాన్ని చివరిగా సాధారణీకరణం చేసే బోధన పద్ధతి.

**కార్యక్రమ నిర్వహణ ప్రయోజనం(Program outcomes):**

వార్తాపత్రిక అనేది ప్రజలకు సమాచారాన్ని పంచే శక్తివంతమైన సాధనం అవి జ్ఞానానికి గొప్ప మాధ్యమం కూడా

ప్రతిరోజు వార్తాపత్రికలు చదవడం అనేది అపార జ్ఞాన సంపదను పొందడానికి సహకరిస్తుంది.

వార్తాపత్రిక చదవడం వల్ల పదజాలం మెరుగుపడుతుంది ఏ అంశంపై అయిన సులువుగా మాట్లాడవచ్చు.

ప్రభావవంతంగా అంశాలను వివరించవచ్చు.

.

వార్తాపత్రిక పఠనం వలన పఠననైపుణ్యం గ్రహణంనైపుణ్యము పెరుగుతుంది.

విమర్శనాత్మక ఆలోచన పెరుగుతుంది.

ప్రపంచాన్ని చూసే దృష్టి వార్తాపత్రికలు మార్చుతాయి.

## 2. బతుకమ్మ పండుగ నిర్వహణ: (celebration of Bathukamma Festival)

- **లక్ష్యము: (objectives)**

  **తెలంగాణ రాష్ట్ర పండుగ** అయిన బతుకమ్మ ప్రత్యేకతను విద్యార్థినులకు అవగతం చేయుట.

  బతుకమ్మ తయారీలో, ఉత్సవ నిర్వహణలో విద్యార్థినులను పాల్గొనేలా చేయడం.

- **నిర్వహణ తేదీ: (Date of Conduction)**

  29-09-2018.





- **నేపథ్య వివరణ : (theme of the program)**
  - తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ.

.

- బంధాలను అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే వేడుక బతుకమ్మ పండుగ.
- ప్రకృతిని పూజించే పండుగబతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం లో అశ్విజ మాస శుద్ధ పాడ్యమితో ప్రారంభమయ్యే సంబరాలు తొమ్మిది రోజుల పాటు సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తయి .
- ఈ బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.
- ఈ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రతీక .
- రంగురంగుల పూలను త్రికోణాకారంలో పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు అనే పాటలను పాడుతారు.
- ఎంగిలిపూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులు  దేని ప్రత్యేకత దానిదే. 9 రోజులపాటు కొనసాగే బతుకమ్మలను నీటి ప్రవాహంలో నిమజ్జనం చేస్తారు ఈ పాటలు చాలా వినసొంపుగా ఉంటాయి.
- బతుకమ్మ పండుగ శరత్ ఋతువును సూచిస్తుంది. ఇది వివిధ రకాల పూలను కొలిచే పండుగ.
- **తొమ్మిది రోజుల బతుకమ్మ నైవేద్యాలు:**
  9 రోజులపాటు ప్రతిరోజూ ఓ రకమైన నైవేద్యం సమర్పిస్తారు. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువతీయువకులు పాల్గొంటారు. చివరిరోజును సద్దుల బతుకమ్మ అంటారు. ఈరోజు మాత్రం నైవేద్యాన్ని మహిళలు తయారు చేస్తారు.[5]

1. **ఎంగిలి పూల బతుకమ్మ**: మహా అమవాస్యరోజు బతుకమ్మ మొదటిరోజు వేడుక మొదలవుతుంది. తెలంగాణలో దీన్ని పెత్రామస అని కూడా అంటారు. నువ్వులు, బియ్యంపిండి, నూకలు కలిపి నైవేద్యం తయారు చేస్తారు.
2. **అటుకుల బతుకమ్మ**: ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నాడు చేస్తారు. సప్పిడి పప్పు, బెల్లం, అటుకులతో నైవేద్యం తయారు చేసి అమ్మవారికి సమర్పిస్తారు.

.

3. **ముద్దపప్పు బతుకమ్మ**: ముద్దపప్పు, పాలు, బెల్లంతో నైవేద్యం తయారు చేసి సమర్పిస్తారు.
4. **నానే బియ్యం బతుకమ్మ**: నానేసిన బియ్యం, పాలు, బెల్లం కలిపి నైవేద్యం చేస్తారు.
5. **అట్ల బతుకమ్మ**: అట్లు లేదా దోశ నైవేద్యంగా సమర్పిస్తారు.
6. **అలిగిన బతుకమ్మ**: ఈరోజు ఆశ్వయుజ పంచమి. నైవేద్యమేమి సమర్పించరు.
7. **వేపకాయల బతుకమ్మ**: బియ్యంపిండిని బాగా వేయించి వేపపండ్లుగా తయారు చేసి నైవేద్యంగా సమర్పిస్తారు.
8. **వెన్న ముద్దల బతుకమ్మ**: నువ్వులు, వెన్న లేదా నెయ్యి, బెల్లం కలిపి నైవేద్యం తయారు చేస్తారు.
9. **సద్దుల బతుకమ్మ**: ఆశ్వయుజ అష్టమి నాడు ఆదేరోజు దుర్గాష్టమిని జరుపుకుంటారు. ఐదురకాల నైవేద్యాలు తయారు చేస్తారు.

పెరుగన్నం, చింతపండు పులిహోర, నిమ్మకాయ అన్నం, కొబ్బరన్నం, నువ్వులన్నం. తొమ్మిదిరోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు ఉపయోగిస్తారు.

తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటిరోజు బతుకమ్మను ఎంగిలిపువ్వు బతుకమ్మ అని, చివరి రోజు బతుకమ్మను సద్దుల బతుకమ్మ అని అంటారు. ఈ రోజుల్లో ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి చేరుకుని ఈ పూల పండుగ జరుపుకోవటానికి తయారవుతారు. ఈ తొమ్మిది రోజులలో వీరు రోజూ బతుకమ్మలు చేసి, ప్రతీ సాయంత్రం వాని చుట్టూ తిరుగుతూ ఆడుతారు. ఆ తరువాత దగ్గరలో ఉన్న జలాలలో నిమజ్జనం చేస్తారు.

- **విద్యార్థి స్పందన: (Students Response )**
    - కళాశాలలో జరిపిన బతుకమ్మ పండుగ కోసం విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంతో పాల్గొనడం జరిగిందీ.
    - వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి తమ సృజనాత్మకతను చాటడం జరిగింది.
    - తెలంగాణ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలను అర్థం చేసుకోవడం జరిగింది.
    - బతుకమ్మలను పేర్చడం వెనుక దాగివున్న నిగూఢమైన సాంస్కృతిక ,శాస్త్రీయ ధోరణులను గురించి అవగాహన చేసుకోవడం జరిగింది.

3.వార్తాపత్రిక పఠనము: (News paper reading)

.

➢ లక్ష్యము: (Objectives)

విద్యార్థుల యొక్క పఠన , భాషణ ,శ్రవణ లేఖన గ్రహణ నైపుణ్యాలను పెంపొందించుట విద్యార్థులు వార్తా పత్రిక చదివిన చేయుట విశ్లేషించేలా చేయుట.



➢ **నిర్వహణ తేదీ: (date of conducting)**

12-10-2018

➢ **పాల్గొన్నవారు : (Students participated)**

**MPCS 1ST YEAR students**

➢ **నేపథ్య వివరణ :(Theme explanation)**

- వార్తాపత్రిక అనేది ప్రజలకు సమాచారాన్ని పంచే శక్తివంతమైన సాధనం అవి జ్ఞానానికి గొప్ప మాధ్యమం కూడా
- ప్రతిరోజు వార్తాపత్రికలు చదవడం అనేది అపార జ్ఞాన సంపదను పొందడానికి సహకరిస్తుంది.
- వార్తాపత్రిక చదవడం వల్ల పదజాలం మెరుగుపడుతుంది ఏ అంశంపై అయిన సులువుగా మాట్లాడవచ్చు.
- ప్రభావవంతంగా అంశాలను వివరించవచ్చు.
- వార్తాపత్రిక పఠనం వలన పఠననైపుణ్యం గ్రహణంనైపుణ్యము పెరుగుతుంది.
- విమర్శనాత్మక ఆలోచన పెరుగుతుంది.
- ప్రపంచాన్ని చూసే దృష్టి వార్తాపత్రికలు మార్చుతాయి.

➢ **విద్యార్థి స్పందన: Students Response)**

.

- వార్తాపత్రిక పఠణం వలన విద్యార్థులు పఠన, గ్రహణ, భాషణ,నైపుణ్యాల గురించి అవగాహన పొందడం జరిగింది.
- జ్ఞాన సముపార్జననలో పత్రికా పఠన ప్రాముఖ్యతను గుర్తించడం జరిగింది.

## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు (Constitutiom day celebrations)

లక్ష్యాలు:

పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వాన్ని యొక్క ప్రాముఖ్యత వివరించడం.

దేశం యొక్క ఐక్యత మరియు సమగ్రతను కాపాడటానికి గల ఆవశ్యకతను వివరించడం.

విద్యార్థులు ప్రాథమిక హక్కుల గురించి తెలుసుకోవడం.

ప్రాథమిక విధుల గురించి తెలుసుకోవడం.



నిర్వహణ తేదీ:

26-11-2018

కార్యక్రమం గురించి:

రాజ్యాంగ దినోత్సవం నాడు, ఆర్థిక శాస్త్ర విభాగం, పొలిటికల్ సైన్స్ ,తెలుగువిభాగంతో కలిసి ఒక సహకార కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యతను స్మరించుకోవడం మరియు జరుపుకోవడం,

.

విద్యార్థులు మరియు అధ్యాపకులలో దాని సూత్రాలు మరియు విలువలపై లోతైన అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

TTWRDC W, సిరిసిల్ల కళాశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమూహ చర్చలు, వ్యాస రచన, ప్రసంగం, ఇంటరాక్టివ్ సెషన్‌లు మరియు రాజ్యాంగం యొక్క చారిత్రక సందర్భం మరియు పరిణామంపై నమూనా ప్రదర్శనలు వంటి అనేక రకాల కార్యకలాపాలు నిర్వహించారు. ఈ కార్యకలాపాలలో పాల్గొనిన వారికి రాజ్యాంగ ఫ్రేమ్‌వర్క్, పాలన మరియు సమాజాన్ని రూపొందించడంలో దాని పాత్ర మరియు సమకాలీన కాలంలో దాని ఔచిత్యంపై విలువైన అంతర్దృష్టులను అందించాయి.

రాజ్యాంగ పాలన, హక్కులు మరియు పౌరసత్వానికి సంబంధించిన సమస్యలపై క్లిష్టమైన చర్చల్లో పాల్గొనడానికి విద్యార్థులకు ఇది ఒక వేదికగా కూడా ఉపయోగపడింది.

మన సామూహిక భవిష్యత్తును రూపొందించడంలో రాజ్యాంగ సూత్రాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది.

పాల్గొన్న విద్యార్థులు:మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు

**అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు: (Celebration of International Women's Day)**

- **లక్ష్యము: (Objectives)**

  **సమాజ నిర్మాణంలో మహిళల పాత్రపై అవగాహన కల్పించుట.**

- **నిర్వహణా తేదీ: (Date of conducting)**

  7-03- 2019.

- **నేపథ్య వివరణ: (Theme of Program)**

  - **ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు, ఆ రోజున మహిళలు వారి విజయాలకు గుర్తింపు పొందుతారు. మొదటి IWD 20వ శతాబ్దం ప్రారంభంలో ఉత్తర అమెరికా మరియు ఐరోపాలోని లేబర్ గ్రూపులచే నిర్వహించబడింది, త్వరలో**

.



గుర్తింపు మరియు అధికారాన్ని పొందింది మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలపై ప్రభావం చూపింది.

- మహిళల కృషి, ప్రత్యేకత, ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రతి సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు.
- ఈ కార్యమంలో మహిళా సాధికారిత,సమనత్వం,సంస్కృతి మరియు సంప్రదాయాలు,మహిళల హక్కుల పరిరక్షణ మరియుసమస్యలపై సామజిక స్పృహ కల్పించడం జరుగుతుంది.
- ఈ సందర్భంగా విద్యార్థినులకు **"సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర"** అనే అంశంపై వ్యాసరచన పోటీలు , పలు సాంస్కృతిక కార్యమాలు నిర్వహించారు.

- **విద్యార్థుల స్పందన: (Students Response)**
- మహిళా జీవితం యొక్క ప్రాముఖ్యత, సాధికారత ఆవశ్యకత గురించి తెలుసుకున్న విద్యార్థులు ఎంతో స్ఫూర్తిని పొందారు.కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన, విభిన్న వస్త్రాలంకరణ పోటీలు, విభిన్న కేశ అలంకరణ పోటీలు, నృత్య ప్రదర్శన వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని విద్యార్థులు ఎంతో ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని పొందడం జరిగింది.

**చార్ట్ ద్వారా పాఠ్యాంశాలు భోధన:(Teaching by using charts)**

**లక్ష్యము (Objectives):**

- విద్యార్థినిలో పఠన, లేఖన, భాషణ, శ్రవణ,గ్రహణ సామర్థ్యాలను పెంపొందించుట.

.

- తెలుగు సాహిత్యంలో రచయితలను వారి రచన ల జీవిత విశేషాలు పరిచయం చేయుట.

- **నిర్వహణ తేదీ:**

  **18 -12-2019.**

- **వివరణ:**

- పేపర్ చార్ట్‌లు పాఠ్యాంశాల భోధనలో అద్భుతంగా ఉపయోగపడతాయి. ఇవి గణనీయమైన దృశ్య సాయంగా పనిచేస్తాయి, విద్యార్థుల శ్రద్ధను ఆకర్షించి, పాఠాలను సులభంగా అర్థం చేసుకునేలా చేస్తాయి.

- M. అఖిల (MPCS 2) విద్యార్థినీ తెలుగు సాహిత్య చరిత్రలో వివిధ కవులు గురించి, రచయితల గురించి వివరించుటకు చార్ట్ లను తన బోధన వనరుగా ఎంచుకుంది.

- **అనుసరించిన బోధన విధానాలు:**

- **విద్యార్థీ బోధన:**విద్యార్థులు తాము బోధించే అంశాలను చురుగ్గా పరిశోధించి సిద్ధం చేసుకుంటారు, లోతైన అవగాహన మరియు నిలుపుదల కోసం బోధనా సామాగ్రి నీ సిద్ధం చేసుకుంటారు.

- **ప్రశ్న సమాధాన పద్ధతి:**

విద్యార్థులు తమ సహచరులు మరియు అధ్యాపకుల నుండి ప్రశ్నలకు సమాధానమివ్వడంతో విమర్శనాత్మక ఆలోచన మరియు తక్షణ విశ్లేషణాత్మక నైపుణ్యాలను ప్రోత్సహించారు.

.

**సహకార పద్ధతులు:**

- సామూహిక అభ్యసనం: విద్యార్థులను గుంపులుగా విభజించి, వారిని అంశాలను చార్ట్స్ రూపంలో తయారుచేయమనడం. ఇది టీమ్ వర్క్ ను ప్రోత్సహిస్తుంది మరియు నేర్చుకున్న విషయాలను పునరుద్ధరించడంలో సహాయపడుతుంది.
- తరగతి చర్చలు: చార్ట్స్ ను తరగతి చర్చలకు కేంద్ర బిందువుగా ఉంచి ప్రశ్నలు అడగడం మరియు విద్యార్థులు తమ సమాధానాలను చార్ట్స్ కి అనుసంధానించడం.
- **కార్యక్రమ నిర్వహణ ప్రయోజనాలు: (program outcomes)**
- ఈ పద్ధతులను అనుసరించడం ద్వారా, పేపర్ చార్ట్స్ తో తెలుగు భాషా పాఠ్యాంశాలను బోధించడం మరింత ప్రభావవంతంగా మరియు ఆకర్షణీయంగా చేయవచ్చు.
- వివిధ కవులకు ,రచయితలకు సంబంధించిన జీవిత విశేషాలను బిరుదులను రచనలను రచన శైలి ప్రత్యేకతలను పోల్చవచ్చు.
- **నిర్వహించిన వారు:**
- **M. సుధా సింధు .**

.